సూర్య 18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 5 డిసెంబర్ 2024 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 44
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం చవితి ఉ.11.38 వరకు ఉత్తరాషాఢ సా.5.02 వర్జ్యం రా.8.56 నుంచి 10.30 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.00 నుంచి 10.48 వరకు


3 లో


## 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

● రైతు భరోసా విధివిధానాలు, కులగణన వివరాలపై ప్రధానంగా చర్చ ● ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని భావిస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్

ఈ నెల 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు భరోసా విధివిధానాలు, కులగణన వివరాలపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉన్నది. అయితే ఈ సమావేశాల్లో.. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అటకెక్కించడంపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎండగట్టాలని నిర్ణయించింది. రైతు భరోసా విధివిధానాలపై అసెంబ్లీలో చర్చిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇ ఒక ప్రకటన చేశారు. కులగణన వివరాలపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరుగుతుందని చెప్పారు.

## తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంపనలు

● ఇరు రాష్ట్రాలలో రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో కంపించిన భూమి


2 లో

ఒకవైపు వర్షాలు, చలితో ప్రజలు బయటకు వచ్చేందుకు నానా అవ స్థలు పడుతుంటే.. మరోవైపు భూకంపంతో బయటకు పరుగులు పెట్టాల్సి వచ్చిం ది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా భూకంపం రిక్టర్ స్కేల్ పై 5.3 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారికంగా సమాచారం. తెలంగాణ రాష్ట్ర మొత్తానికి ములుగు జిల్లా కేంద్ర బిందువుగా ఉన్నటువంటి ఏపీ సెంటర్ నివేదికను పరిశీలించగా భూమి లోపల 40 కిలోమీటర్ల నుండి ఈ రేడియేషన్ ఉద్భవించినట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం ఉదయం 7.27 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది.


## నేడు మహా సీఎంగా ఫడణవీస్ ప్రమాణ స్వీకారం

● భాజపా శాసనసభాపక్ష సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక ● కేంద్ర పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ హాజరు ● శాసనసభలో మహాయుతి కూటమికి కూడా ఆయనే నేతృత్వం ● ఉప ముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ శిందే , అజిత్ పవార్ ● ప్రధాని మోడీ సహా ఎన్డీయే కీలక నేతలు ప్రమాణ స్వీకారానికి హాజరు


6 లో

మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా భాజపా సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ పేరు ఖరారైంది. ఈమేరకు బుధవారం జరిగిన భాజపా కోర్ కమిటీ సమావేశంలో ఫడణవీస్ పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. డిసెంబరు 5న ఆయన మహారాష్ట్ర సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపాయి.
కోర్ కమిటీ భేటీ తర్వాత ముంబయిలోని విధాన్ భవన్‌లో భాజపా శాసనసభాపక్ష సమావేశం జరిగింది.
ఈ సమావేశానికి కేంద్ర పరిశీల కులుగా ఉన్న నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ హాజరయ్యారు.

## భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు


5 లో

సెన్సెక్స్ 111, నిఫ్టీ 10 పాయింట్లు చొప్పున లాభం

## అమెరికా చిప్ పరిశ్రమకు చైనా షాక్


6 లో

● ఇప్పటికే చైనాతో వాణిజ్య యుద్ధం తీవ్రతరం ● మరికొన్ని రోజుల్లో అధికారం చేపట్టనున్న అమెరికాలో ట్రంప్ ● ఆర్థిక, వాణిజ్య, టెక్ అంశాలను ఆయుధాల వలే వాడుతోందని చైనా ఆరోపణలు

## దక్షిణ కొరియా అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానం


6 లో

● పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రతిపక్షాలు ● శుక్రవారం లోపు ఓటింగ్‌కు తీసుకురావచ్చే అవకాశం

దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ పై ఆ దేశ పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీలు అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఇది గట్టెక్కాలంటే పార్లమెంటులో మూడింట రెండు వంతుల సభ్యుల మద్దతు అవసరం.

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమే

● అందుకే అక్కడ మొదట ఉద్యమం మొదలైంది ● శాతవాహన యూనివర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తాం ● ప్రజల ఆశీస్సులతోనే సామాన్యుడినైన నేను సీఎం అయ్యా ● సీఎం రేవంత్ వ్యాఖ్యలు


3 లో

తెలంగాణ ఇస్తామని సోనియా మొదట ఈ గడ్డ పైనుంచే చెప్పారని, ఎన్ని అవాంతరాలు వచ్చినా ఆమె ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ముఖ్య మంత్రి రేవంత్?రెడ్డి అన్నారు. ప్రజల ఆశీస్సులతోనే సామాన్యుడినైన తాను సీఎం అయ్యారని తెలిపారు. తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమే నని, దాని కోసమే ఖమ్మం జిల్లా పాల్వంచలో మొదట ఉద్యమం మొదలైం దని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా రాజ్యం.. రాష్ట్రంగా మారిందని వ్యాఖ్యానించారు. పెద్దపల్లి జిల్లాలో రూ.వందల కోట్ల పనులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు తమను బెది రించి పనులు చేయించుకున్నారని సరదాగా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను ఏడాది పాలన ను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు.

## తుపాకీ చూపించి మరీ ఆస్తుల్లో వాటాలు లాగేసుకున్నారు

● ఈ తరహా చేష్టలు మునుపెన్నడూ జరగ లేదు ● గత ప్రభుత్వ విద్యుత్ ఒప్పందాలపై ఏం చేయాలో అధ్యయనం చేస్తాం ● ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయటానికి వాట్సప్ ద్వారా నమోదు పద్ధతి ● ఎన్టీఆర్ భవన్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన సీఎం చంద్రబాబు ● అనంతరం మీడియాతో సీఎం ఇష్టాగోష్టి

అధికారం అండతో గన్ను పెట్టి బలవంతంగా ఆస్తులు రాయించుకోవటం దేశ చరిత్రలోనే లేదని సీఎం చంద్రబాబు విస్మయం వ్యక్తం చేశారు. ఈ తరహా నేరాల పట్ల ఏం చర్యలు తీసుకోవాలో ఆలోచిస్తున్నట్లు తెలిపారు. జగన్ హయాంలో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలపై ఏం చేయాలో అధ్య యనం చెయ్యాలని అధికారులకు సూచించారు. ఒకసారి కుదిరిన ఒప్పం దాన్ని రద్దు చేస్తే జరిమానా కట్టేలా చర్యలుండాలని చెప్పారు.


2 లో

### అంతా ఇంతే!



వైసీపీ భూకబ్జాల ముందు ఈ భూకంపం ఏపాటిది..

## ప్రజా పాలనలో పేదవాడి సొంతింటి కల సాకారం


7 లో

● లబ్ధిదారుల ఎంపికకు రంగం సిద్ధం ● పారదర్శకంగా ఎంపికకు మొబైల్ యాప్ ● 5న ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ ● 6వ తేది నుంచి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ● ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ● రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## ప్రోబా-3లో సాంకేతిక లోపం..

● చివరి నిమిషంలో ప్రయోగం వాయిదా ● ఇస్రో ప్రతిష్ఠాత్మక మరో ప్రయోగం పీఎస్ఎల్వీ సీ59 ● సూర్యుడి కరోనాపై పరిశోధనల కోసం ప్రయోగం ● ఇస్రో ద్వారా నింగిలోకి ఈఎస్ఏ ఉపగ్రహం ● శ్రీహరికోట షార్ కేంద్రం నుంచి నింగిలోకి


3 లో


6 లో

## సంభాల్‌కు నో ఎంట్రీ!

● ఘాజీపూర్ వద్ద రాహుల్‌ను అడ్డుకున్న పోలీసులు ● తన రాజ్యాంగ హక్కును కాలరాస్తున్నారని రాహుల్ ధ్వజం ● స్థానికేతరుల ప్రవేశంపై ఆంక్షలున్నాయన్న పోలీసులు

ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల అల్లర్లు జరిగిన సంభల్లో బాధితులను పరామ ర్శించేందుకు బయల్దేరిన లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సార థ్యంలోని కాంగ్రెస్ బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఆ బృందంలో ఎంపీ ప్రియాంకా గాంధీతోపాటు యూపీకి చెందిన ఐదుగురు ఎంపీలు ఉన్నారు. స్థానికేతరుల ప్రవేశంపై ఆంక్షలున్న నేపథ్యంలో ఘాజీపూర్ సరిహద్దు వద్ద వాహనాలను యూపీ పోలీసులు అడ్డుకున్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

● ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది ● కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లోకి సొమ్ములు జమ ● అవనిగడ్డ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లపై క్షేత్ర స్థాయి పరిశీలన ● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్


2 లో



# ప్రజా సమస్యల పరిష్కారానికి వైసీపీ పోరుబాట

- జనవరి రెండో వారం తరువాత జగన్ జిల్లాల వారీ పర్యటనలు
- ఉచిత రైతు బీమా కోసం ఈ నెల 11 ర్యాలీలు
- జనవరి 3న ఫీజు రీయంబర్స్ మెంట్ అంశం పైన పోరుబాట

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు కావటంతో ఇక తమ పాత్ర పోషించేందుకు సిద్దమయ్యారు. ఎన్నికల్లో ఓటమి తరువాత కూటమి ప్రభుత్వం పైన మీడియా సమావేశాల ద్వారా టార్గెట్ చేస్తున్న జగన్..ఇక, పార్టీ నిరసనలకు నిర్ణ యించారు. రైతు, విద్యార్థుల సమస్యల పైన పోరుబాటకు డిసైడ్ అయ్యారు. ఈ మేరకు నిరసనల కార్యాచరణ షెడ్యూల్ ప్రకటించారు. జనవరి రెండో వారం తరు వాత జిల్లాల వారీగా పర్యటనల ప్రారంభిస్తానని జగన్ మరోసారి స్పష్టం చేసారు. వైసీపీ పోరుబాట మాజీ సీఎం జగన్ పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశంలో నేతలకు కీలక దిశా నిర్దేశం చేసారు. ఆరు నెలల సమయం వేచి చూసినా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని పేర్కొన్నారు. ప్రజల తరపున పోరాటాలు చేయాల్సిన సమ యం వచ్చిందని వివరించారు. రైతులకు రూ 20 వేల పెట్టుబడి సాయం తో పాటు గా ధాన్యానికి మద్దతు ధర, ఉచిత పంటల భీమా పునరుద్దరణ డిమాండ్ తో 11న వైసీపీ నేతలు ర్యాలీలు చేయనున్నారు. కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ వైఫల్యాలపై ఇక, ఈ నెల 27వ తేదీన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెంచిన కరెంట్ ఛార్జీల పైన అన్ని జిల్లాల్లోని విద్యుత్ ఎస్ఈ కార్యాలయాలు..సీఎండీ కార్యాలయాలకు స్థానిక ప్రజలతో వెళ్లి వినతి పత్రాలు ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. జనవరి రెండో వారం తరువాత జిల్లాల పర్యటన ప్రారంభిస్తానని జగన్ మరోసారి తాజా సమావేశంలో స్పష్టం చేసారు.

## తుపాకీ చూపించి మరీ ఆస్తుల్లో
# వాటాలు లాగేసుకున్నారు

- ఈ తరహా చేష్టలు మునుపెన్నడూ జరగ లేదు
- గత ప్రభుత్వ విద్యుత్ ఒప్పందాలపై ఏం చేయాలో అధ్యయనం చేస్తాం
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయటానికి వాట్సప్ ద్వారా నమోదు పద్ధతి
- ఎన్టీఆర్ భవన్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన సీఎం చంద్రబాబు
- అనంతరం మీడియాతో సీఎం ఇష్టాగోష్టి

అమరావతి: అధికారం అండతో గన్ను పెట్టి బలవంతంగా ఆస్తులు రాయించుకోవటం దేశ చరిత్రలోనే లేదని సీఎం చంద్రబాబు విస్మయం వ్యక్తం చేశారు. ఈ తరహా నేరాల పట్ల ఏం చర్యలు తీసుకోవాలో ఆలోచిస్తున్నట్లు తెలిపారు. జగన్ హయాంలో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలపై ఏం చేయాలో అధ్యయనం చెయ్యాలని అధికారులకు సూచించారు. ఒకసారి కుదిరిన ఒప్పందాన్ని రద్దు చేస్తే జరిమానా కట్టేలా చర్యలుండాలని చెప్పారు. అన్నివైపుల నుంచి ప్రజల కోణంలో మంచి ఏదనేది బేరీజు వేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి సీఎం వినతులు స్వీకరించారు. సమస్యలన్నింటినీ సావధానంగా విన్న చంద్రబాబు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం సీఎం మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు.

**రైతు భరోసా కేంద్రాల్లో అవకతవకలు:**

ప్రజాసమస్యల పరిష్కారం దిశగా చేపడుతున్న కార్యక్రమాలను సీఎం పంచుకున్నారు. ప్రజలకు తక్కువ ధరకే ఇసుక అందాలనే ఉద్దేశంతో చాలా సమస్యలను పరిష్కరించామన్నారు. ఉచిత ఇసుక బోర్డు పెట్టి ఎన్ని టన్నులైనా రవాణా చేసుకునేలా వెసులుబాటు కల్పించినట్లు వెల్లడించారు. కృష్ణాజిల్లా పామర్రు, పెనమలూరు నియోజకవర్గాల్లో రైతు భరోసా కేంద్రాల్లో అవకతవకల అంశం సీఎం చంద్రబాబు దృష్టికి వచ్చింది. రైతుల నుంచి ఎక్కువ ధాన్యం సేకరించి రికార్డుల్లో తక్కువ చూపిస్తూ అధికారులు, మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వెంటనే సమస్యను పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.

**వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు:**

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయటానికి వాట్సప్ ద్వారా నమోదు పద్ధతి పెట్టామని సీఎం తెలిపారు. అందులో రిజిస్టర్ చేయగానే ఐవీఆర్ఎస్ ద్వారా మెసేజ్ వెళ్తుందన్నారు. తద్వారా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగిందో లేదో తనిఖీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇటీవల తుపాను వచ్చినప్పుడు రైతుల మీద



భారం పడకుండా రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరించి మిల్లులకు పంపినట్లు తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులు వస్తే ప్రభుత్వాన్ని నిందించటం సహజమేనన్న సీఎం, తాము మాత్రం పరిష్కారాలు చూపిస్తామని పేర్కొన్నారు. అధికారుల్లో నిర్లక్ష్య వైఖరి: అవినీతి గురించి విన్నాం కానీ వ్యాపారాల్లో మెజారిటీ వాటాలు బలవంతంగా లాక్కోవటం ఇప్పుడే చూస్తున్నానని సీఎం అన్నారు.
కాకినాడ పోర్టు, సెజ్‌లలో బలవంతంగా వాటాలు రాయించుకున్న వ్యవహారం ల్యాండ్ గ్రాబింగ్ పరిధిలోకి వస్తుందేమో సీఎం చూడాలన్నారు. భూ వివాదాల ఫిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని వీటికి అధికారులు పరిష్కారం చూపకుండా తన సీటు నుంచి వేరొకరికి బదిలీ చేయటమే పరిష్కారం అనుకోవటం సరికాదని హితవు పలికారు. కొంతమంది అధికారుల్లోనూ నిర్లక్ష్య వైఖరి వచ్చిందని సీఎం విమర్శించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ ఫిర్యాదు పరిష్కరించాలన్నదే తమ తపన అని స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌లో కొలువుదీరిన నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం

- వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధిలో నాబార్డ్ ముఖ్యభూమిక..
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి పెద్దపీట
- రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్ వ్యవసాయం
- అమరావతిలో నాబార్డ్‌కు ఐకానిక్ భవనం
- కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చట్టం
- గత ఐదేళ్లలో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యమైంది
- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా రుణ ప్రణాళిక, పర్యవేక్షణ, అభివృద్ధి మరియు వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్రాభివృద్ధికి నాబార్డ్ తనవంతు కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు బుధవారం విజయవాడలోని స్టాలిన్ సెంట్రల్ కాంప్లెక్స్ లో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్, నాబార్డ్ ఛైర్మన్ షాజీ కెవి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడంలో నాబార్డు విశేష కృషి చేస్తోందన్నారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తూ ముందుకెళ్తున్నారని తెలిపారు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.45 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో నాబార్డ్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు 64 శాతం, రాష్ట్ర జీడీపీలో నాబార్డ్ 34 శాతంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థలను అమరావతికి తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లో ఉన్న నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం రాష్ట్రానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.
అమరావతిలో నిర్మించే నాబార్డ్ శాశ్వత ప్రాంతీయ కార్యాలయానికి ఇప్పటికే భూమిని కేటాయించడం జరిగిందని, దేశంలోనే ఎక్కడాలేని విధంగా అన్నిరకాల సదుపాయాలతో ఒక ఐకానిక్‌లా నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకొస్తామని, కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం అమలు చేస్తామన్నారు. ఫిషరీస్ రంగంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలబెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎగుమతులను మరింత ప్రోత్సహిస్తామన్నారు.
డ్రోన్లతో వ్యవసాయం చేసేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే 40 వేల డ్రోన్లు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. నాబార్డ్, బ్యాంకింగ్ సెక్టార్ ప్రభుత్వానికి సహకరించి రాష్ట్రాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. నాబార్డు సహాయంతో ప్రతిపాదించిన పథకాలు, ప్రాజెక్టులన్నింటినీ ప్రారంభించి మంజూరైన రుణాలను సద్వినియోగం చేసుకునేందుకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని సూచించారు. భారత్ అతివేగంగా అభివృద్ధి చెందుతోందని, నాబార్డ్ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. బ్యాంకింగ్ నెట్ వర్క్‌ను బలోపేతం చేయడానికి మరియు



సమ్మిళిత బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడానికి నాబార్డ్ విశేష కృషి చేస్తుందని, స్వయం ఉపాధిని పెంపొందించడం, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో నాబార్డ్ ముఖ్యపాత్ర పోషిస్తోందని తెలిపారు. నాబార్డ్ ఛైర్మన్ షాజీ కెవి మాట్లాడుతూ.. నాబార్డు ద్వారా సహాయం అందిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. నాబార్డు సంబంధిత శాఖలు, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీలతో నిరంతరం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం మరియు ఆర్థిక సమ్మిళితం చేయడంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ముందంజలో ఉంటారన్నారు.
నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్.గోపాల్ మాట్లాడుతూ.. గ్రామీణ భారతానికి సేవ చేయడంతోపాటు వ్యవసాయం మరియు గ్రామీణ శ్రేయస్సుకు నాబార్డ్ తన నిబద్ధతను నెరవేరుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, సహకారశాఖ సెక్రటరీ ఎ.బాబు, ప్రభుత్వ కార్యదర్శి డి.రొనాల్డ్ రోస్, రిజర్వ్ బ్యాంక్ ఆఫీసర్స్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం.. మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, సహకారశాఖ సెక్రటరీ ఎ.బాబు, ప్రభుత్వ కార్యదర్శి డి.రొనాల్డ్ రోస్ లను నాబార్డ్ ఛైర్మన్ షాజీ కెవి పొందూరు ఖాదీ కండువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.



## సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించడమే
# మా ప్రభుత్వ లక్ష్యం

- నాటక కళాకారులకు పింఛన్‌ను పునరుద్ధరణకు కృషి చేస్తా
- పద్యనాటకం కేవలం తెలుగు వారి స్వంతం
- పర్యాటక, కళా రంగాన్ని పెంచి పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- కళా సాంస్కృతిక పునరుజ్జీవం కోసం అందరి సహకారం అవసరం
- కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా రోడ్ మ్యాప్‌ను రూపొందిస్తున్నాము
- వేడుకగా నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి ప్రమాణ స్వీకారం
- గానగంధర్వులు పద్మశ్రీ. ఘంటసాల 102వ జయంతి వేడుకలు
- కందుల దుర్గేష్, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కళలు సాంస్కృతిక వైభవాన్ని వైభ వాన్ని పునరుద్ధరించటమే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుందని, నృత్య, నాటక, సృజనాత్మకత, సాంస్కృతిక అకాడమీలతో కళారంగానికి పూర్వ వైభవం తీసుకు వస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో గాన గంధర్వులు, పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గా గుమ్మడి గోపాలకృష్ణ ప్రమాణ స్వీకారమహోత్సవం అత్యంత వేడుకగా నిర్వ హించారు. ముందుగా కీ.శే. పద్మశ్రీ. ఘంటసాల విగ్రహానికి మంత్రి కందుల దుర్గేష్, గుమ్మడి గోపాల కృష్ణ, నాయకులు, కళాకారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గా గుమ్మడి గోపాలకృష్ణ చేత మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లా డుతూ పద్య నాటకంలో గుమ్మడితో సరితూగగల సమకాలిన నటుడు లేడని గుర్తు చేశారు. మన తెలుగు ఖ్యాతిని దేశ, విదేశాల్లో పెంపొందించారన్నారు. అసలు తెలుగు సంస్కృతిలోనే పద్య నాటకం ఒక భాగమని, రాగయుక్తంగా పద్య నాటకా న్ని ప్రదర్శించడంలో మన శైలి ప్రపంచంలో మరే భాషకు లేదన్నారు. అంతటి విశిష్టత ఉన్న పద్య నాటకం కీర్తిని దశదిశలా వ్యాపించచేసిన గుమ్మడి గోపాలకృష్ణ మనందరికి ఆదర్శనీయుడని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కళలు, సాంస్కృతిక వైభవాలు క్షీణించాయని, వాటిని మళ్లీ పునరు ద్ధరించడమే మా ప్రభుత్వ లక్ష్యమని, కళాకారులకు చేయుతనందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. కళాకారులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, వారికి నిలిచిపోయిన పింఛన్లు మరలా పునరుద్ధరించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. పర్యాటక, కళా రంగాన్ని పెంచి పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవి రెండు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని, పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించేందుకు కళాకారులు తమ వంతు సహకారం అందిస్తూ వస్తున్నారని ఇకపై కూడా వారి సేవలు సద్వినియోగం చేసుకుంటామన్నారు. కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఒక రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.
సమర్థుడైన నాయకుడు ఉంటే ఆ జట్టు కచ్చితంగా విజయం సాధిస్తుందని, అలాగే నాటక అకాడమీ కి సమర్థుడైన నాయకుడు గుమ్మడి గోపాలకృష్ణ బాధ్యత లు స్వీకరించడం శుభపరిణామమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇకపై కళా కారుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కళారంగం గొప్పతనానికి వన్నె తెచ్చిన గుమ్మడి సారధ్యంలో ఇక ఆయా రంగాలు కొత్త శోభను సంతరించుకుని నూతన కళాకారులకు కొత్త ఊపు తెస్తారని ఆశిస్తున్నానన్నారు. తొలి నాళ్లలో సినిమాటోగ్రఫీ మంత్రిగా చేసిన నేటి సీఎం చంద్రబాబు, స్వయాన కళాకారుడైన నేటి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సాంస్కృతిక వైభవం వెలుగొందుతొందని మంత్రి కందుల దుర్గేష్ నొక్కి వక్కాణించారు. నాటక అకాడమి నూతన ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ తనకు ఛైర్మన్ గా పదవి రెండోసారి ఇవ్వడంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మొదటి సారి కూడా ఇదే రోజున అంటే డిసెంబర్ 4న ప్రమాణ స్వీకారం చేశానని, మళ్లీ రెండో సారి కూడా డిసెంబర్ 4న ప్రమాణ స్వీకారం చేయడం గొప్పగా ఉందన్నారు. పూర్వం పొలం పనులు ముగిసిన తరువాత పంట విరామ కాలంలో ప్రజలందరూ ఆటలు, పాటలు, నాటకాలతో కాలక్షేపం చేశావారని గుర్తుచేశారు. మళ్లీ నాటక రంగానికి అంతటి పూర్వ వైభవం తేవడానికి తన వంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. కళాకారుడు, వారి కుటుంబ సభ్యులు కూడా గర్వంగా మేము కళాకారులం అని చెప్పుకునేలా చేస్తానని కళల ట్రైనింగ్ అకాడమీలు ఏర్పాటు చేయడంతో పాటు వారానికి కనీసం ఒక నాటకం ప్రదర్శించేలా, తద్వారా కళాకారులను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పద్మశ్రీ వచ్చిన కళాకారులను సైతం పిలిచి ఒక్క శాలువా కప్పిన దాఖలాలు లేవని ఎద్దేవ చేశారు. ముందుగా కీ.శే. పద్మశ్రీ. ఘంటసాల పాటల కచేరీని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన ఛైర్మన్ ను మంత్రి, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావ్, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఛైర్మన్ తేజశ్వీలు, నాయకులు, కళాకారులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో భయాందోళనకు గురి చేసిన భూప్రకంపనలు

- రాష్ట్రవ్యాప్తంగా రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో కంపించిన భూమి

హైదరాబాద్: ఒకవైపు వర్షాలు, చలితో ప్రజలు బయటకు వచ్చేందుకు నానా అవ స్థలు పడుతుంటే.. మరోవైపు భూకంపంతో బయటకు పరుగులు పెట్టాల్సి వచ్చిం ది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా భూకంపం రిక్టర్ స్కేల్ పై 5.3 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారికంగా సమాచారం. తెలంగాణ రాష్ట్ర మొత్తానికి ములుగు జిల్లా కేంద్ర బిందువుగా ఉన్నటువంటి ఏపీ సెంటర్ నివేదికను పరిశీలించగా భూమి లోపల 40 కిలోమీటర్ల నుండి ఈ రేడియేషన్ ఉద్భవించినట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం ఉదయం 7.27 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.0గా నమోదైంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు వెల్లడించారు. భూకంప కేంద్రం నుంచి 225 కి.మీ పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది. ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం, జగ్గయ్యపేట, నందిగామ, ఏలూరు సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. తెలంగాణలో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్, జన గామ జిల్లాల పరిధిలో ప్రకంపనలు వచ్చాయి. హైదరాబాద్ నగర పరిధిలోని వన స్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో భూమి కంపించిం ది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, హనుమకొండ, భూపాలపల్లితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, చర్ల, చింతకాని, నాగులవంచ, ఇల్లెందు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. ఏటూరు శంకరాజుపల్లెలో ఓ ఇంటి గోడ కూలింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 3 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు తెలిపారు.

**ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రం..**

భూ ప్రకంపనలు వచ్చిన మరికొన్ని ప్రాంతాలు : ఏలూరు జిల్లా కొయ్యలగూడెం, వేలేరుపాడు, కుక్కునూరు, బుట్టయగూడెం, టి.నరసాపురం మండలం బొర్రాంపాలెం, జంగారెడ్డిగూడెం పట్టణం, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఎన్టీఆర్ జిల్లా నందిగామ, గంపలగూడెం, అనుముల్లంక, తిరువూరు, పెనుగంచిప్రోలు వరంగల్ జిల్లాలోని నర్సంపేట జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం, చెన్నారావుపేట మండల కేంద్రం

**50 ఏళ్ల తర్వాత ఆ తీవ్రతతో :** 1969లో భద్రాచలం పరిసరాల్లో దాదాపు ఇదే తీవ్రతతో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. సుమారు 50 ఏళ్ల తర్వాత నేడు ఆ తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని భూగర్భ శాస్త్రవేత్తలు చెప్పారు. భూమి పగుళ్లలో ఒత్తిడితో స్థానచలనం జరిగి ప్రకంపనలు వస్తుంటాయని తెలిపారు.హైదరాబాద్, భద్రాచలం, ఏటూరు నాగారం, ములుగు తదితర ప్రాంతాలు జోన్-3లో ఉన్నాయన్నారు. జోన్-5లో ఉన్న ఉత్తర భారతంలోని ప్రాంతాలతో పోలిస్తే మన దగ్గర తీవ్రత తక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.





ఆగస్టులో మేడారం ప్రాంతంలో
టోర్నడో తరహా గాలులకు కూలిన చెట్లు.. (పాతచిత్రం)

ఆ ఘటనతో సంబంధముందా? మేడారంలో భూకంప కేంద్రం గుర్తించిన నేపథ్యంలో ఇటీవల జరిగిన ఓ ఘటనపై స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ ఏడాది ఆగస్టు 31న మేడారం ప్రాంతంలో భారీ వర్షంతో పాటు టోర్నడో తరహాలో బలమైన ఈదురు గాలులు వీచాయి. సుమారు 50వేల చెట్లు నేలకూలాయి. ఏటూరునాగారం నుంచి మేడారం మీదుగా తాడ్వాయి మండలం గోనెపల్లి వరకు దాదాపు 150 ఎకరాల విస్తీర్ణంలో ఈ నష్టం జరిగింది. ఇప్పుడు అదే ప్రాంతంలో భూకంప కేంద్రాన్ని శాస్త్రవేత్తలు గుర్తించడంతో ఆ ఘటనతో దీనికి ఏమైనా సంబంధం ఉందా?అనే కోణంలో చర్చ జరుగుతోంది. అయితే వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులకు, భూ ప్రకంపనలకు సంబంధం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**40 కి.మీ లోతులో భూకంప కేంద్రం: అర్వింద్‌కుమార్**

తెలుగు రాష్ట్రాల్లో భూ ప్రకంపనలపై తెలంగాణ విపత్తు నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ వివరణ ఇచ్చారు. ములుగు జిల్లా మేడారం వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు చెప్పారు. భూమికి 40 కి.మీ లోతులో ప్రకంపనలు వచ్చాయన్నారు. భూకంప కేంద్రం ఎక్కువ లోతులో ఉన్నందున ప్రకంపనల తీవ్రత తక్కువగా ఉందని చెప్పారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం మేరకు ఎలాంటి నష్టం జరగలేదన్నారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని వివరించారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు

- ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లోకి సొమ్ములు జమ
- అవనిగడ్డ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లపై క్షేత్ర స్థాయి పరిశీలనలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: 'రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దు.. ధాన్యం తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవద్దు.. రైతు పండించిన ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంద'ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు భరోసా ఇచ్చారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామని హామీ ఇచ్చారు. బుధవారం కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని చల్లపల్లి, ఘంటసాల మండలాల్లో స్థానిక శాసన సభ్యులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారితో కలసి శ్రీ మనోహర్ గారు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు. రైతులు రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో సమస్యలపై రైతులను ఆరా తీశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తేమ శాతం అటూ ఇటూగా ఉన్నా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. సాయంత్రంలోపు రైతులు సిద్ధం చేసిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని దిశానిర్దేశం చేశారు. చల్లపల్లి మండలం పాత మాజేరు, మంగళాపురం, చల్లపల్లి, కాసానగరం, పెదప్రోలు, ఘంటసాల మండలం లంకపల్లి తదితర గ్రామాల పరిధిలో శ్రీ మనోహర్ గారు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు వేగవంతం

- న్యాయశాఖ కార్యదర్శితో మంత్రి ఫరూక్ సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ విభాగం( లీగల్, లెజిస్లేటివ్ అఫైర్స్, జస్టిస్ ) కార్యదర్శిగా జి ప్రతిభా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు ఫ్యామిలీ కోర్టు, నాలుగవ జిల్లా అదనపు సెషన్స్ జడ్జిగా పనిచేస్తున్న ప్రతిభా దేవిని గత నెల 22వ తేదీన రాష్ట్ర న్యాయ విభాగం కార్యదర్శి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. రెండేళ్ల పాటు డిప్యుటేషన్ పై ప్రతిభా దేవి న్యాయశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా న్యాయ విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ లతో మంత్రి ఫరూక్ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోడమే కాకుండా, శాసనసభ,శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంపై పకడ్బందీగా కార్యాచరణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం కర్నూలు ను న్యాయ రాజధాని అంటూ ప్రజలను మభ్యపెట్టడం జరిగిందని అన్నారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో న్యాయపరమైన సేవలు సీమ జిల్లాల ప్రజలకు అత్యంత చేరువ కానున్నాయని అన్నారు.మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్‌తో రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు పునర్నిర్మానంపై మంత్రి ఫరూక్ చర్చించారు.

# పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు

- రిక్టర్ స్కేల్ పై అత్యధికంగా 5.3 తీవ్రత నమోదు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా నుంచి విశాఖ జిల్లా వరకు స్వల్పంగా సంభవించిన భూప్రకంపనలు రిక్టర్ స్కేలుపై మూడు పాయింట్ల లోపే నమోదై ఉంటుంది. రాష్ట్రంలో పలు చోట్ల రెండు నుంచి మూడు సెకన్లు మాత్రమే భూమి కంపించింది. ఇది ఫీబుల్ స్థాయిగా నిర్ధరణ అయింది. తెలంగాణ ములుగు జిల్లాలో 5.3 తీవ్రత నమోదు కాగా.. ఏపీలో రాజమండ్రి వరకు 230 కిలోమీటర్లు వాయువ్య దిశలో దాని ప్రభావం 2.9 లోపుగా ఉంటుంది. ఏపీలో చాలా స్వల్ప స్థాయిలో భూమి కంపించిందని, 12 స్థాయిలతో కూడిన భూకంప తీవ్రత జాబితాలో ఇది రెండో స్థానమేనని కూర్మనాథ్ వెల్లడించారు. దీన్ని ఫీబుల్ స్థాయి అని పిలుస్తారని ఆయన చెప్పారు. ఫీబుల్ స్థాయిలో భూకంపం సంభవిస్తే ఎటువంటి ప్రమాదాలకు అవకాశం ఉండదని రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. ప్రజలెవరూ ఆందోళన చెందొద్దని భరోసానిచ్చారు. సిస్మిక్ జోన్ పరంగా చూసినా ప్రస్తుతానికి ఏపీ సేఫ్ జోన్‌లోనే ఉందని తెలిపారు.

## 10 కోట్ల విలువైన ఆస్తులను
# లాక్కున్న ఎమ్మెల్సీ తలశిల రఘురాం

- రూ.38 లక్షల నగదు, ఆస్తి పత్రాలు తీసుకెళ్లిన మాజీమంత్రి శంకర్ నారాయణ
- వైసీపీ హయాంలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు కేసులు బనాయింపు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వైసీపీ బాధితుల మొర
- పార్టీ కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన సీఎం... సమస్యల పరిష్కారానికి హామీ
- అన్నక్యాంటీన్‌కు రూ.1 లక్ష విరాళం అందించిన వృద్ధురాలు బేబీ సరోజిని

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నేతల దుర్మార్గాలు, దురాగతాలపై బాధితులు ఒకొక్కరు వరుసగా బయటకు వస్తున్నారు. వైసీపీ నేతల అరాచకాలతో తమకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విన్నవించుకుంటున్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ముఖ్యమంత్రికి... తమపై వైసీపీ మూకలు దుర్మార్గంగా ఎలా దాడులు చేసింది, ఆస్తులు ఎలా దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారనే దానిని బాధితులు వివరించారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరగా, అన్యాయాలు, అక్రమాలపై విచారణకు హామీ ఇచ్చారు. అలాగే దివ్యాంగులు, వృద్ధుల నుంచి అర్జీలు తీసుకుని తక్షణ సాయంగా పలువురికి ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందించారు.

**ఎమ్మెల్సీ తలశిల రఘురాంపై ఫిర్యాదు :** అధికారాన్ని అడ్డంపెట్టుకుని వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం తమ తండ్రిపై అక్రమ కేసులు పెట్టి వేధించారని, నాటి సీఐ రవీంద్ర, ఏసీపీ హనుమంతురావుతో బెదిరించి రూ.10 కోట్ల విలువైన తమ ఆస్తులు రాయించుకన్నారని గొల్లపూడికి చెందిన కారెంపూడి అభిరామ్ సీఎంకు ఫిర్యాదు చేశారు. ఎంపీటీసీ ఎన్నికల్లో తన తండ్రి రవీంద్ర నామినేషన్ వేశారన్న అక్కసుతో లక్ష్యంగా చేసుకుని వేధించి కేసులు పెట్టి 73 రోజులు జైల్లో పెట్టారని వాపోయారు. తమ దగ్గర అప్పు తీసుకున్న వారిని తిరిగి ఇవ్వనివ్వకుండా అడ్డుకుని రూ.3.5 కోట్లు నష్టపోయేలా చేశారని, ఆర్థిక ఇబ్బందులతో తన తండ్రి గుండెపోటుతో మృతి చెందారని అభిరామ్ కన్నీటిపర్యంతమయ్యారు. తలశిల రఘురాంపై విచారణ చేయిస్తే ఇలాంటి దుర్మార్గాలు ఎన్నో బయటకు వస్తాయని చెప్పారు.

**శంకర్ నారాయణది అదే దారి :** వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న శంకర్ నారాయణ బెదిరించి మరీ తమ ఆస్తులను బలవంతంగా లాక్కున్నారని సత్యసాయిజిల్లా, పెనుకొండ మండలం, చంద్రగిరి గ్రామానికి చెందిన జి.మధు సీఎం వద్ద మొరపెట్టుకున్నారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా నాటి సీఐ శ్రీహరి, ఎస్ఐ భాషా తిరిగి తమనే బెదిరించారన్నారు. తనను, తన భార్యను నాలుగు రోజుల పాటు స్టేషన్లో ఉంచి తమ ఇంట్లోని రూ.38 లక్షల నగదు, ఇతర ఆస్తి పత్రాలు తీసుకెళ్లారని చెప్పుకున్నారు. తమకు చెందిన కొంత భూమిని ఎస్ఐ, సీఐ అమ్ముకున్నారని, తగిన న్యాయం చేయాలని కోరారు. చంపావతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలింపును అడ్డుకున్నందుకు 2022లో తనపై వైసీపీ నేత మైపాడు ప్రసాద్ దాడి చేశారని, తిరిగి తనపైనే కేసులు పెట్టారని నెల్లిమర్లకు చెందిన పి.సురేష్ చెప్పుకొచ్చారు.



# 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

**రైతు భరోసా విధివిధానాలు, కులగణన వివరాలపై ప్రధానంగా చర్చ**

**ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని భావిస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్**

హైదరాబాద్ : ఈ నెల 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు భరోసా విధివిధానాలు, కులగణన వివరాలపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉన్నది. అయితే ఈ సమావేశాల్లో.. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అటకెక్కించడంపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎండగట్టాలని నిర్ణయించింది. రైతు భరోసా విధివిధానాలపై అసెంబ్లీలో చర్చిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇ ఒక ప్రకటన చేశారు. కులగణన వివరాలపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ఏడాది పాలన తనకు సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అంతేగాక సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తామని ప్రకటించారు.

## లగచర్లను సందర్శించే హక్కు లేదా?

హైదరాబాద్ సంభాల్ ను సందర్శించడం లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హక్కు అయితే లగచర్లను సందర్శించే హక్కు మధుసూదనాచారికి లేదా? అని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. లగచర్లకు వెళ్తుండగా మధుసూదనాచారిని అడ్డుకోవడాన్ని ప్రశ్నించారు.ఆయన లగచర్లకు వెళ్తుండగా పోలీసులు ఎందుకు అరెస్ట్ చేశారని రాహుల్ గాంధీని ఉద్దేశించి ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రాజ్యాంగ విలువలకు స్థానం లేదని మండిపడ్డారు. సంభాల్కు రాహుల్ గాంధీ వెళ్లవచ్చు... కానీ లగచర్లకు తాము వెళ్లవద్దట.. సిగ్గుపడాల్సిన విషయమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమే

**శాతవాహన యూనివర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తాం**

**ప్రజల ఆశీస్సులతోనే సామాన్యుడినైన తాను సీఎం అయ్యా**

**సీఎం రేవంత్ వ్యాఖ్యలు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఇస్తామని సోనియా మొదట ఈ గడ్డ పైనుంచే చెప్పారని, ఎన్ని అవాంతరాలు వచ్చినా ఆమె ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. ప్రజల ఆశీస్సులతోనే సామాన్యుడినైన తాను సీఎం అయ్యారని తెలిపారు. తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమేనని, దాని కోసమే ఖమ్మం జిల్లా పాల్వంచలో మొదట ఉద్యమం మొదలైందని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా రాజ్యం.. రాష్ట్రంగా మారిందని వ్యాఖ్యానించారు. పెద్దపల్లి జిల్లాలో రూ.వందల కోట్ల పనులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. మంత్రి శ్రీధర్బాబు తమను బెదిరించి పనులు చేయించుకున్నారని సరదాగా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్రెడ్డి, బండి సంజయ్కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు..చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు.




## రోశయ్య హైదరాబాదును కోరుకున్నారు

**సీఎం రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమం బుధవారం హైటెక్స్లో రోశయ్య మెమోరియల్ ఫోరం, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు , ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాను చంద్రబాబు నాయుడుతోకలిసి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడానికి రోశయ్య ఇంటికి వెళ్లానని, తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు రోశయ్య, చంద్రబాబుకు ఒక మాట చెప్పారన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ చూడయ్య చంద్రబాబు నాకు చీరాలలో ఏమీ లేదు.. 50 ఏళ్ళ క్రితం అక్కడున్నది అమ్ముకుని హైదరాబాద్కు వచ్చి.. అమీర్పేట ప్రాంతంలో ఇల్లు కట్టుకున్నా.. నేను హైదరాబాద్ వాడినే తప్ప.. నాకు ఆ రాష్ట్రమా.. ఈ ప్రాంతమా అనేది లేదని.. రెండు ప్రాంతాలు నాకు సమానమే" అని రోశయ్య చంద్రబాబుకు చెప్పారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డికి ఏ ప్రాంతంలో రోశయ్య విగ్రహం పెడితే బాగుంటుందో సూచన చేస్తే తప్పకుండా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాబోయే నాల్గవ వర్ధంతి లోపు రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయన ఆర్యవైశ్య మిత్రులకే కాదు.. అందరికీ స్ఫూర్తి అని సీఎం కొనియాడారు. వార్డు మెంబర్ నుంచి... పార్లమెంట్ మెంబర్ వరకు.. రాష్ట్ర మంత్రి నుంచి ముఖ్యమంత్రి వరకు రోశయ్య ఒక స్ఫూర్తి అని.. అలాంటి వ్యక్తుల విగ్రహాలు ఉండడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇచ్చినవాళ్లమవుతాయని అన్నారు. రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తామని.. తెలంగాణ ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య మిత్రులకు మాట ఇస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# దేశ చరిత్ర, సంస్కృతి, కళలు ప్రతిబింబించేలా 'కృష్ణవేణి సంగీత నీరాజనం'

- 6,7,8 తేదీల్లో విజయవాడ తుమ్మల పల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కార్యక్రమం నిర్వహణ
- కార్యక్రమానికి హాజరు కానున్న కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, గజేంద్ర సింగ్ షెకావత్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పిలుపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశ సాంస్కృతిని, చరిత్రను, ప్రాచుర్యంలో లేని ప్రాంతాలను, స్థానికంగా ప్రఖ్యాతి పొందిన సంగీతం, నృత్య ప్రతిభను ప్రపంచానికి తెలియజేయాలన్న ఉద్దేశంతో డిసెంబర్ 6,7,8 తేదీల్లో విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం చేపట్టబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం వివరాలు వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పెద్ద ఎత్తున జరిగే కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతారని తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కళాకారులు కార్యక్రమానికి వస్తారని ఈ నేపథ్యంలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. గడిచిన ఐదేళ్లలో కుంటుపడిన రాష్ట్ర సంస్కృతి, కళలు, ఇతర కార్యక్రమాలను పునప్రారంభిద్దామన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కళలకు కాణాచి అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళా, సాంస్కృతిక వైభవాన్ని పునరుజ్జీవింపజేసేందుకు నిర్వహిస్తున్న అద్భుతమైన కార్యక్రమంగా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని అభివర్ణించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఇప్పటికే రాష్ట్రంలోని రాజమండ్రి, కర్నూలు, మంగళగిరి, శ్రీకాకుళం లాంటి ప్రాంతాల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. భారతదేశంలో అనాదిగా పరిఢవిల్లుతున్న కళలు, సంస్కృతిని ప్రజలందరికీ తెలియజేసి పునరుత్తేజం పొందాలన్న ఉద్దేశంతో రాష్ట్ర సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పర్యాటక శాఖకు సంబంధించి ప్రాచుర్యంలో లేని ప్రాంతాలను ప్రపంచానికి తెలియపరుస్తామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చొరవతో, పర్యాటక శాఖ కృషితో కేంద్ర ప్రభుత్వం సాస్కి(స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) పథకం ద్వారా పర్యాటక రంగానికి దాదాపు రూ.177 కోట్లు కేటాయించిందన్నారు. ఆ నిధులతో అఖండ గోదావరి, గండికోట ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక (డీపీఆర్) పంపించగా సానుకూలత వ్యక్తమైందన్నారు. జనవరి నుండి పనులు ప్రారంభిస్తామన్నారు.

అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రూ. 99 కోట్లతో శతాబ్దం చరిత్ర కలిగి నిరుపయోగంగా ఉన్న హేవలాక్ బ్రిడ్జిని అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. గ్లాస్ బ్రిడ్జి, బోట్ రైడింగ్, వాటర్ స్పోర్ట్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. బ్రిడ్జి లంకను అభివృద్ధి చేస్తామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి అద్భుత పర్యాటక కేంద్రంగా రాజమహేంద్రవరంను తీర్చిదిద్దుతామన్నారు. అదే విధంగా కడియం నర్సరీని అద్భుతంగా తీర్చిదిద్ది పర్యాటక కళ తెస్తామన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర, గొప్ప వారసత్వ సంపదకు ప్రతీక అయిన గండికోటలో అడ్వెంచర్ టూరిజం అభివృద్ధికి శ్రీకారం చుడతామన్నారు.



గండికోట అభివృద్ధిలో భాగంగా రిసార్ట్స్, కెఫ్టేరియాను నిర్మిస్తామన్నారు. గ్రాండ్ కాన్యన్ తరహాలో గండికోటలో అంతర్జాతీయ పర్యాటక మౌలిక వసతులు కల్పించి ఇంటర్నేషనల్ ఐకానిక్ టూరిస్ట్ డెస్టినేషన్ సెంటర్ గా మార్చేందుకు చర్యలు చేపడతామన్నారు.కేరళకన్నా అద్భుతమైన ప్రకృతి సౌందర్యం ఆంధ్రప్రదేశ్ సొంతమని మంత్రి దుర్గేష్ తెలిపారు. పర్యాటకులు ఏదైనా పర్యాటక ప్రాంతానికి వస్తే మూడు నాలుగు రోజులు గడిపేలా మౌలిక వసతులు కల్పించి, టూరిజం సర్క్యూట్ లను అభివృద్ధి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఈ తరహా మరిన్ని కార్యక్రమాలను విస్తృతపరుస్తామన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, వెల్ నెస్, హెరిటేజ్, అడ్వెంచర్ టూరిజంలను అభివృద్ధి చేస్తామన్నారు.

గడిచిన ఐదేళ్లలో నాడు ప్రతిపక్ష నేతలుగా ఉన్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లను విమర్శించేందుకే నాటి పర్యాటక శాఖ మంత్రి పని చేశారన్నారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి చేద్దామన్న ఆలోచన చేయలేదని విమర్శించారు. తద్వారా పర్యాటక రంగం కుంటుపడిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని, త్వరలోనే రాష్ట్రాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని

**ప్రోబా-3లో సాంకేతిక లోపం..**

## చివరి నిమిషంలో ప్రయోగం వాయిదా

**ఇస్రో ప్రతిష్ఠాత్మక మరో ప్రయోగం పీఎస్ఎల్వీ సీ59**

**సూర్యుడి కరోనాపై పరిశోధనల కోసం ప్రయోగం**

**ఇస్రో ద్వారా నింగిలోకి ఈఎస్ఏ ఉపగ్రహం**

**శ్రీహరికోట షార్ కేంద్రం నుంచి నింగిలోకి**



శ్రీహరికోటః సూర్యుడి వెలుపలి వలయమైన కరోనాపై అధ్యయనం కోసం ఐరోపా అంతరిక్ష పరిశోధన సంస్థ (ఈఎస్ఏ) చేపట్టిన ప్రోబా-3 ప్రయోగం చివరి నిమిషంలో వాయిదా పడింది. ఐరోపా స్పేస్ ఏజెన్సీకి చెందిన ఈ ఉపగ్రహాన్ని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ ద్వారా నింగిలోకి పంపనున్న విషయం తెలిసిందే. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి బుధవారం 4.05 నిమిషానిలకు రాకెట్ దూసుకెళ్లాల్సి ఉండగా.. ప్రోబా-3 ఉపగ్రహంలో సాంకేతికలోపం తలెత్తింది. చివరి నిమిషంలో దీనిని గుర్తించడంతో శాస్త్రవేత్తలు ప్రయోగం వాయిదా వేశారు. ప్రయోగానికి ముందు నిర్వహించే కౌంట్డౌన్ నిలిపివేశారు. ప్రోబా-3 ప్రయోగానికి సంబంధించిన 25 గంటల కౌంట్డౌన్ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైంది. అయితే, సూర్యుడిన్ని అధ్యయనం కోసం రూపొందించిన ఉపగ్రహంలో సాంకేతికలోపంతో ప్రయోగం నిలిపివేసినట్టు ఇస్రో తెలిపింది. సమస్యను పరిష్కరించిన తర్వాత ప్రయోగించున్నట్టు పేర్కొంది. అయితే, ప్రయోగాన్ని గురువారం నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రచండ భానుడి వెలుగుల మధ్య మసకమసకగా ఉండే కరోనా చూడటం చాలా కష్టం. వీటిని అధిగమించి, కరోనాపై లోతైన పరిశోధనకు ఈఎస్ఏ ప్రోబా-3 ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. జంట ఉపగ్రహాలను నింగిలోకి పంపి, కృత్రిమ సూర్యగ్రహణాలను సృష్టించడం ద్వారా కరోనాను అధ్యయనం చేయడం దీని ప్రత్యేకత.

# ఇళ్ల పట్టాల్లో అవకతకవల నిగ్గు తేలుస్తాం



- రెవిన్యూ సదస్సుల్లో అక్రమాల లెక్క తీస్తాం
- అనర్హులకు కేటాయించిన ఇళ్ల పట్టాలను వెనిక్కి తీసుకుంటాం
- లీజు, కేటాయింపు భూముల వినియోగంపైనా పరిశీలన
- అన్ని రకాల భూ వివాదాలకు పరిష్కారంగా రెవిన్యూ సదస్సులు
- 33 రోజులు పాటు రెవిన్యూ సదస్సులు
- ఆ తర్వాత 45 రోజుల కాల వ్యవధిలో పిర్యాదులకు పరిష్కారం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అన్ని రకాల భూ వివాదాలకు పరిష్కారం చూపేందుకే ఈనెల ఆరో తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 17,564 గ్రామాల్లో రెవిన్యూ సదసులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం భూ వివాదాలను పరిష్కరించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయకపోగా...వారి స్వార్ధం కోసం, భూములను ప్రజల నుండి లాగేసుకునేందుకోసం మరిన్ని సమస్యలను కల్పించారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో భూ వివాదాలు నెలకొన్నాయని చెప్పారు. వీటిని పరిష్కరించి సామాన్య ప్రజలకు న్యాయం చేసే ఉద్దేశ్యంతో సీఎం చంద్ర బాబు ఎప్పటికప్పుడు రెవెన్యూ అంశాలపైన సమీక్షలు చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా ప్రజల సమస్యలను తీర్చేందుకు రెవెన్యూ సదస్సులు కూడా నిర్వహించాలని నిర్ణయించామని, ఈనెల ఆరో తేదీన ఈ సదస్సులు ప్రారంభమై 33 రోజుల రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో జరగుతాయని చెప్పారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణ నేపథ్యంలో బుధవారం మంగళగిరిలోని సీసీఎల్ఎ కార్యాయలంలో జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో మంత్రి అనగాని సత్యప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదులు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి గ్రామంలోనూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గత ప్రభుత్వ పాపాల పరంపర కారణంగా భూ వివాదాలు పెద్ద ఎత్తున పెరిగిపోయాయని, వాటన్నింటికీ పరిష్కారం చూపేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ గ్రామానికి సంబంధించిన అన్ని రకాల భూ రికార్డులను ప్రదర్శిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న అసైన్డ్ భూములు, ఫ్రీ హోల్డ్ భూములు, లీజ్ భూములు, కేటాయింపు భూములు ఇలా అన్ని రకాల భూముల వివరాలు రెవెన్యూ సదస్సుల్లో ప్రకటిస్తామని చెప్పారు.

ఆ గ్రామంలో ఎన్ని ఇళ్ల పట్టాలు మంజూరు చేశారనే వివరాలను కూడా వెల్లడిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో 22 లక్షల ఇళ్ల పట్టాలను ఇచ్చామని గొప్పగా చెప్పుకున్నప్పటికీ వాటిల్లో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు ఇళ్ల స్థలాలు నావి అని చెప్పుకునేందుకు ముందుకు రావడం లేదని, అంటే ఇళ్ల పట్టాల మంజూరులోనూ పెద్ద కుంభకోణం జరిగిందని అర్థమౌతోందన్నారు. వైసీపీ కార్యకర్తలకు పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలను కట్టబెట్టినట్లు తెలుస్తోందని, వీటన్నింటిపైన రెవెన్యూ సదస్సుల్లో చర్చించి లబ్దిదారుల జాబితాలను వెల్లడించి అనర్హులను తేలుస్తామని చెప్పారు. అనర్హులుగా తేలిన వారి నుండి ఇంటి స్థలాన్ని వెనక్కి తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు కేటాయిస్తామని తెలిపారు.

ఇళ్ల పట్టాల అంశంలోనే కాక అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ చేసిన వాటిల్లో ఏవైనా అక్రమాలు జరిగాయా అనేది కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. లీజుభూములు, కేటాయింపు భూములు ఆ గ్రామంలో ప్రయో జనకరంగా ఉన్నాయో లేవో పరిశీలిస్తామని, వాటిల్లనూ అక్రమాలు జరిగితే వాటిని తిరిగి తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. సామన్యుల భూములను అక్రమంగా 22ఏ లో చేర్చారా లేదా అనే అంశాన్ని కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలిస్తామని, ఎవరైనా నష్టపోతే వారికి న్యాయం చేస్తామని చెప్పారు. అలాగే బలవంతంగా సామాన్యుల నుండి ఎవరైనా భూములు లాక్కున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని, వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల మంజూరుపైన కూడా రెవెన్యూ సదస్సుల్లో చర్చిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

**విద్యా ప్రమాణాల మెరుగుకై**

## మెగా పేరెంట్ - టీచర్ మీట్

**రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తల్లిదండ్రుల సహకారం, భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకే సారి ఈ నెల 7 వ తేదీన మెగా పేరెంట్ - టీచర్ మీట్ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. బాపట్ల మున్సిఫల్ హై స్కూల్ లో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ హాజరు అవుతారన్నారు. తల్లిదండ్రు లు, పూర్వ విద్యార్థులు, సంబందిత పాఠశాలల్లో చదివిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, దాతలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్ లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు మెగా పేరెంట్- టీచర్ మీట్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులను పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షిం చే విధంగా ప్రైవేటు పాఠశాలల కంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహిస్తు న్నామన్నారు. ఇటు వంటి కార్యక్రమాన్ని ఇప్పటికే చిన్న రాష్ట్రమైన డిల్లీలో నిర్వహించడం జరిగిందని, పెద్ద రాష్ట్రాల్లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లోనే నిర్వహించడం జరుగుచున్నదన్నారు.

# స్వయం ఉపాధి పథకాలకు రూ.1977 కోట్లు



- ఆర్థికంగా వెనుకబడిన కులాల సంక్షేమానికి రూ.10,274 కోట్లు కేటాయింపు
- కాపు కార్పొరేషన్ కు రూ.4,647 కోట్లు నిధులు కేటాయింపు
- రాష్ట్ర చరిత్రలోనే ఈఏడాది బడ్జెట్లో బిసిలకు అత్యధిక నిధులు
- ప్రతి ఇంటి నుండి ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- బిసి అభ్యర్థుల కోసం 26 జిల్లాల్లో డిఎస్సి ఉచిత కోచింగ్ కేంద్రాలు ప్రారంభమయ్యాయి
- రాష్ట్ర బిసి,ఇబిసి సంక్షేమం,చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాల సామాజిక,ఆర్థిక,రాజకీయ అభివృద్ధే లక్ష్యంగా ఎన్డిఏ ప్రభుత్వం బిసిలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఈఏడాది రాష్ట్ర బడ్జెట్లో రూ.39వేల 7 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నిధులు కేటాయించిన ప్రభుత్వంగా నిలిచిందని రాష్ట్ర బిసి,ఇబిసి,చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు.బుధవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ నుంచి నేటి సీఎం చంద్రబాబు వరకు బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదనేందుకు బిసిల అభ్యున్నతికి ఇంత పెద్దఎత్తున ఈఏడాది నిధుల కేటాయింపే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా మంత్రి పేర్కొన్నారు.అదే విధంగా బిసి-ఎ,బి,డి,ఇ వర్గాలకు ఏడు కార్పొరేషన్ల ద్వారా వివిధ పథకాలకు రూ.17వేల 319 కోట్లను కేటాయించడం కూడా మంచి శుభ పరిణామమని మంత్రి అన్నారు.

బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రూ.1,977.53 కోట్ల సబ్సిడీ రుణాలను అందజేయనున్నట్టు మంత్రి సవిత పేర్కొన్నారు.వాటిలో రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ (50%) రూ.1,046.76 కోట్లు,ఎన్బిసిఎఫ్డిసి టర్మ్ లోన్ల కింద రూ.129.29 కోట్లు, బ్యాంకు రుణంగా రూ.778.42 కోట్లు,లబ్ధిదారు వాటా(10%)గా రూ.22.96 కోట్లు మొత్తం కలిపి రూ.1,977.53 కోట్లు సబ్సిడీ రుణాలుగా అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.దానివల్ల మొత్తం 1,33,849 మందకి ప్రయోజనం కలగనుందని తెలిపారు.

26 జిల్లాల్లో డిఎస్సి ఉచిత కోచింగ్ కేంద్రాలు ప్రారంభమం-త్వరలో సివిల్ **సర్వీస్ కోచింగ్ కేంద్రాలు ప్రారంభం:** రాష్ట్రంలోని వివిధ బిసి వర్గాల అభ్యర్థులకు 26 జిల్లాల్లో ఉచిత డిఎస్సి కోచింగ్ కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని మంత్రి సవిత్ పేర్కొన్నారు.అదే విధంగా త్వరలో సవిల్ సర్వీస్ ఉచిత కోచింగ్ కేంద్రాలను ప్రారంభించనున్నట్టు మంత్రి తెలిపారు.

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కూడా బడ్జెట్లో అధిక నిధులు కేటాయింపు రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారి అభ్యున్నతికి ఈప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో ఈవర్గాలకు 7కార్పొరేషన్లకు రూ.10,273.80 కోట్లు కేటాయించడం జరిగిందని వివరించారు. కాపు కార్పొరేషన్ మినహా 6 కార్పొరేషన్ల కింద 383.41 కోట్ల సబ్సిడీ రుణాలు అందజేయనున్నట్టు మంత్రి సవిత వివరించారు.దీనివల్ల 59,309 మందికి లబ్ది కలుగుతుందని చెప్పారు.ఈరుణాల్లో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ(50%) రూ.257.80 కోట్లు, బ్యాంకు రుణం లబ్ధిదారునివాటా రూ.125.61 కోట్లుగా ఉందని తెలిపారు.మొత్తం రూ.383.41 కోట్లు రుణాలు గా అందించనున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

ఈ ఐదేళ్ళ కాలంలో కాపుల సంక్షేమానికి రూ.15 వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల్లో చెప్పిన విధంగా మొదటి ఏడాది రూ.4,646.99 కోట్లు కేటాయించామని మంత్రి సవిత వివరించారు.కాపు యువత, మహిళల ఆర్థికాభివృద్ధికి రూ.496.79 కోట్ల సబ్సిడీ రుణాలు అందజేయనున్నట్టు తెలిపారు.ఆవివరాలు ఈకింది విధంగా ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ మొత్తం రూ.217.79 కోట్లు,బ్యాంకు రుణం రూ.229.25 కోట్లు,లబ్ధిదారుల వాటా రూ.49.75 కోట్లు కలిపి రూ.496.79 కోట్లని మంత్రి సవిత వివరించారు.వివిధ పథకాల కింద అందించే రుణాలు ఈకింది విధంగా ఉన్నాయి.

ప్రతి ఇంటి నుండి ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో సియం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వం ఎంఎస్ఎంఇలు,బిసి కార్పొరేషన్ ద్వారా యూనిట్లను ఏర్పాటు చేస్తోందన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ రుణాలను అందింస్తామని మంత్రి స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బిసి సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.

ఈమీడియా సమావేశంలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖ కార్యదర్శి పోలా బాస్కర్,ఆశాఖ సంచాలకులు డా.మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

DBS

**వేలం ప్రకటన**

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్లు మా రిమైండర్లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.

పూర్తి రుణ మొత్తాన్ని **10.12.2024**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **10.12.2024**న **ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్ఫారమ్లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 56938471 | సుహాసిని దిరిసం | పెదపులిపాక | 20.00 | 18.00 |
| 69633828 | బత్తిన రామారావు | సుల్తాన్నగరం గొల్లపాలెం | 86.30 | 85.40 |
| 69633758 | వెంకటేష్ సీలం | సుల్తాన్నగరం గొల్లపాలెం | 15.20 | 14.70 |
| 27330900 | లింగమనేని అజయ్ కుమార్ | గురునానక్ కాలనీ, విజయవాడ | 345.00 | 330.80 |
| 79538174 | పిల్ల ఆదిలక్ష్మి | విజయవాడ | 45.50 | 45.00 |

తేది : 03.12.2024
స్థలం : చెన్నై

అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

02 డిసెంబర్ 1984 రాత్రి భోపాల్ నగర సమీప యూనియన్ కార్బైడ్ లిమిటెడ్ పెస్టిసైడ్ పరిశ్రమలో విడుదలైన మీథైల్ ఐసోసయనేట్ (ఎంఐసి) వాయువును పీల్చిన 8,000 మంది మరణించగా, 5 లక్షల మంది ఆ విషవాయువు పీల్చి తీవ్ర అనారోగ్యాల పాలు కావడంతో పాటు నేటికి ఆ ప్రాంత ప్రజలు దీర్ఘకాలిక అనారోగ్యాలతో సతమతం అవుతున్నారు. ఇలాంటి భయంకర దుర్ఘటనను గుర్తు చేసుకుంటూ, అవగాహన పెంచుతూ, సుస్థిరాభివృద్ధికి బాటలు వేస్తూ, ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పిస్తూ, గాయపడిన ప్రజలకు చేయూత నివ్వడానికి ప్రతి ఏట 02 డిసెంబర్ రోజున "జాతీయ కాలుష్య నియంత్రణ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచాన్ని కలుషిత గాలి చుట్టేసింది. విశ్వ మానవాళి ఊపిరితిత్తులు మసిబారుతున్నాయి. ప్రపంచమే ఊపిరి బిగబట్టి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో గాలి విషతుల్యం అవుతున్నది. ఏ దేశం చూసినా ఏ మున్నది గర్వ కారణం, సమస్త దేశాలు గాలి కాలుష్య నరక కూపం. నగరవాసుల జీవితం గాల్లో దీపమైంది. బయట పని చేస్తేనే రెండు పూటల ముద్ద దొరుకుతుందని, బయటకు వెళితే మరణం దరిచేరే ప్రమాదపు అంచున బతుకుతున్నామని నగరవాసులు వాపోతున్నారు. గాలి కాలుష్య కూపంలో జీవిస్తున్న నగరవాసులకు అనారోగ్యాలు, అకాల మరణాలు సర్వసాధారణం అయ్యాయి. పిఎమ్2.5 కాలుష్యానికి గురైన పట్టణవాసులకు గుండె జబ్బులు, అస్తమా, క్యాన్సర్, స్ట్రోక్, ఊపిరితిత్తుల సమస్యలతో పాటు పిల్లల్లో మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి.

## ఏ పట్టణం చూసినా ఏమున్నది గర్వకారణం

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య దేశంగా బంగ్లాదేశ్ (సగటు పిఎమ్2.5 గాఢత 79.9 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) నిలుస్తున్నది. తరువాత స్థానాల్లో పాకిస్తాన్(సగటు పిఎం2.5 విలువ 73.7), ఇండియా(54.4), తజకిస్థాన్(49.0), బుర్కినా ఫాసో(46.6), ఇరాక్(43.8), యూఏఈ (43.0), నేపాల్(42.4) లాంటి దేశాలు కాలుషిత ప్రాంతాలుగా పేరు తెచ్చుకుంటున్నాయి. అత్యంత కలుషిత ప్రాంతాలుగా పేరొందిన దేశాలు సత్వరమే కాలుష్య కట్టడి చర్యలు తీసుకోవాలని, లేని యెడల ప్రజల జీవితకాలం తగ్గుతుందని, ప్రజారోగ్యం మంటగలుస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. 29 నవంబర్ 2024 వివాహ ప్రకారం అత్యంత కాలుషిత నగరాల జాబితాలో లాహోర్(పాకిస్థాన్), ఢిల్లీ(భారత్), ఢాకా (బంగ్లాదేశ్), హనోయ్(వియత్నామ్),కోల్‌కతా(భారత్),కాఠ్మండూ(నేపాల్), దుబాయ్(యూఏఈ), జకార్తా(ఇండోనేషియా), సరజెవో(బోస్నియా), కరాచీ(పాకిస్థాన్) పట్టణాలు చోటు దక్కించుకున్నాయి. ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ వివరాల ప్రకారం నవంబర్ 21, 2024న ప్రపంచంతో అత్యంత కాలుషిత నగరాల జాబితాలో బ్రసెల్(బ్రెజిల్), రోమ్(ఇటలీ), స్కోప్జే(నార్థ్ మెసిడోనియా), వాంకోవర్(కెనడా), లైయాన్(ఫ్రాన్స్), కీవ్(ఉక్రెయిన్), మిన్నిపోలీస్(యూఎస్ఏ), సిడ్నీ(ఆస్ట్రేలియా), చికాగో(యూఎస్ఏ), టొరొంటో(కెనడా)లు చోటు దక్కించుకున్నాయి.

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం నవంబర్ తివరి వారంలో అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని న్యూఢిల్లీ కీర్తి గడిస్తున్నది. దాని తర్వాత స్థానాల్లో హాజీపూర్, చర్కీ ధద్రీ, హిస్సార్, సింగ్రౌలీ, భివానీ, రోహతక్ పట్టణాలులు నిలిచాయి. ఢిల్లీలో ప్రతి ఏట దాదాపు 12 శాతం మరణాలకు కారణం గాలి కాలుష్యాన్ని తేలింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం 26 నవంబర్ 2024న అత్యంత శుద్ధ గాలిని అందించే నగరాల జాబితాలో మదికెరీ(కర్నాటక), ఐజ్వాల్(మిజోరామ్), విజయపురి (కర్నాటక), కన్నూర్(కేరళ), షిల్లాంగ్(మేఘాలయా), చమరజనగర్(కర్నాటక), బాల్కోట్(కర్నాటక), కలబురగీ (కర్నాటక), నాగావ్(అస్సాం), కోలార్(కర్నాటక) నగరాలు తొలి 10 స్థానాలు దక్కించుకున్నాయి.

తెలంగాణలోని అత్యంత కలుషిత నగరాల జాబితాలో హైదరాబాదు, సంగారెడ్డి, గడ్డి అన్నారం, కుతుబుల్లాపూర్, ఉప్పల్ కలన్, శేర్‌లిఙగంపల్లి చోటు దక్కించుకున్నాయి. ఏపీలో అత్యంత కలుషిత నగరాల జాబితాలో విశాఖపట్నం, అక్కరంపల్లి, యనమలకుదురు, తిరుపతి, విజయవాడ, చిత్తూరు చోటు దక్కించుకున్నాయి. తెలంగాణలో అత్యల్ప కలుషిత నగరాల్లో సిద్ధిపేట, గుండ్లపోచమ్‌పల్లి, నిజామాబాదులు ప్రముఖంగా గుర్తించబడినవి. అత్యల్ప కలుషిత ఏపి నగరాల జాబితాలో అనంతపూర్, విజయవాడ, అమరావతి, వెములూరు, యనెలకుదురు, అక్కినపల్లి, తిరుపతి, చిత్తూరు, చిన్నచౌక్, విశాఖపట్నం జాబితాలో ఉన్నాయి.

# మట్టి మర్యాదను సంరక్షిస్తేనే మానవాళి మనుగడ !

- నేల నాణ్యత పరిరక్షణతోనే జీవుల జీవనం
- ఆహార భద్రత, పర్యావరణాల మధ్య సంబంధం
- నేలలో 15 నుంచి 18 సహజ అత్యవసర పోషకాలు
- జీవకోటి మనుగడలో నేల ప్రాధాన్యాన్ని చర్చించాలి
- అడవుల నరికివేత, పారిశ్రామికీకరణ, ఎడారీకరణ ఆందోళన కరం



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఖనిజ లవణాలు, కర్బన పదార్థాలు, నీటి తేమ, గాలి సహజ పరిమాణాల్లో కలిసి భూమి ఉపరితలంపైన ఏర్పడిన పొరను నేల లేదా మట్టి లేదా సాయిల్ అంటాం. భూమిపై వృక్షజాతి ఉనికికి ప్రధాన నెలవు నేల మాత్రమే. నేలలో 15 నుంచి 18 సహజ అత్యవసర పోషకాలు నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, సల్ఫర్ లాంటి మూలకాలు ఉంటాయి. మనం నిత్యం తీసుకునే 95 శాతం ఆహార పదార్థాలకి మూలం నేల మాత్రమే. ఆరోగ్యకర భూగ్రహం అనగా పరిశుద్ధ పర్యావరణం, నాణ్యత కలిగిన నేలలు, హరిత సంపదలు, జీవవైవిధ్య పరిరక్షణ అని అర్థం చేసుకోవాలి.

జీవకోటి మనుగడలో నేల ప్రాధాన్యాన్ని చర్చించడానికి 2015 నుంచి ప్రతి ఏట 05 డిసెంబర్‌న ప్రపంచ దేశాలు "ప్రపంచ నేల దినం(వరల్డ్ సాయిల్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. మానవాళి సంక్షేమం, శ్రేయస్సుకు ఊపిరి నాణ్యమైన నేల మాత్రమే అని తెలుసుకోవాలి. ప్రపంచ నేల దినం-2024 ఇతివృత్తంగా "నేల సంరక్షణ : కొలమానాలు, పర్యవేక్షణ, నియంత్రణ (కేరింగ్ ఫర్ సాయిల్ : మెడర్, మానిటర్, మేనేజ్)" అనే అంశాన్ని తీసుకున్నారు. ఆహార భద్రత, పోషకాహార లభ్యత, ప్రతికూల వాతావరణ మార్పుల నియంత్రణ, జీవవైవిధ్య బలోపేతం, పర్యావరణ పరిరక్షణ లాంటి అంశాలు నేల నాణ్యత మీద అధికంగా ఆధారపడి ఉన్నాయి.


నేల సహజ లక్షణాలను కాపాడడానికి నేల నాణ్యతను పెంచడం, నీటిని నిల్వ ఉంచడం, భూగర్భ జలాల వృద్ధి చేయడం, జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, వాతావరణ మార్పులకు కారణమైన కార్బన్ ఉద్గారాల కట్టడి లాంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. నేల నాణ్యత, ఆహార భద్రత, పర్యావరణ పరిరక్షణలు ఒకదాని మీద మరొకటి ఆధారపడి ఉంటాయి. వ్యవసాయం, జీవవైవిధ్యం, నీటి శుద్ధి లాంటి ప్రధాన అంశాల్లో నేల నాణ్యత ప్రధాన పాత్రను నిర్వహిస్తున్నది. నేల కోతలు (నీరు, గాలి, మానవ ప్రమేయం), అడవుల నరికివేత, పారిశ్రామికీకరణ, ఎడారీకరణ, నీటి నిల్వలు, నేల రసాయన స్వభావం, వ్యర్థ నేలలు, పట్టణీకరణ లాంటి కారణాలతో నేల నాణ్యత క్షీణించడం జరుగుతోంది.

నేల నాణ్యతను పరిరక్షించడానికి అడవుల పెంపకం, వాటర్‌షెడ్ నిర్వహణ, ఇంటిపై కూరగాయలు/పువ్వులు/పండ్ల మొక్కలు పెంచడం, వాలు ప్రాంతాలను దున్నడం లేదా కందకాలు తవ్వడం, ఆర్గానిక్ ఫామింగ్, తరుచుగా నేల నాణ్యత పరీక్షలు చేయించడం, కాలుష్యాన్ని తగ్గించడం, యువతకు అవగాహన కల్పించడం, రైతులను చైతన్య పరచడం లాంటి చర్యలు నేల నాణ్యతను పెంచుతాయి లేదా కోతను అరికట్టడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులు పాటించడం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకోవడం, నేల ప్రాధాన్యాన్ని వివరించడం, నేల ఎడారీకరణను అడ్డుకోవడం లాంటి అంశాలను ప్రచారం చేయడం సముచితంగా ఉంటుంది.

జీవుల ఉనికికి కారణమైన నేల లేదా మట్టిని దైవంగా చూడడం, మట్టి సహజ మర్యాదను మంటగలపకుండా జాగ్రత్త పడడం, నేల ఆరోగ్యాన్ని కాపాడడం, నేలలో పోషకాల లోపం లేకుండా చూడడం లాంటివి మనం నిత్యం గుర్తుంచుకోవలసిన అంశాలని తెలుసుకోవాలి. ఆరోగ్యకర భూగ్రహం అనగా సారవంతమైన నేల అని నమ్మాలి. నేల నాణ్యతను కాపాడడంతో పాటు మన కోసం అయినా దానిని పెంచే ప్రయత్నాలను చేయడం మన కనీస కర్తవ్యం.

# విద్యుత్ ఒప్పందాల వెనుక ఎన్ని మాయలో?

- అవినీతి పై వినయ విన్యాసాలు చెయ్యడం విడ్డురం
- చరిత్రలోనే అతి తక్కువ ఖర్చుతో వచ్చే విద్యుత్ అని స్టేట్‌మెంట్లు
- సౌర విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలలో రాష్ట్రాన్ని ఉద్ధరించినట్లు బీరాలు
- తప్పుడు వార్తలు రాస్తున్నారంటూ 100 కోట్ల రూపాయల పరువునష్టం దావా
- అవార్డు అడుగుతున్న వారికి ఆస్కార్ అవార్డు మించి ఇవ్వడం సముచితం



నీరుకొండ ప్రసాద్
9849625610

ప్రజల కళ్ళల్లోకి సూటిగా చూస్తూ తడబడకుండా వెయ్యి అబద్ధాలు ఆడగలడు. ప్రజల తలమీద నిలబడి మీ సేవకుణ్ణి అనగలడు. ప్రజల ఇల్లు గుల్ల జేస్తూ మీ ఇంటికి కాపలా ఉన్నాననగలడు. ప్రజల చేతికి,నోటికి సంకెళ్లు వేసి ఎంత స్వేచ్ఛగా వున్నారో అనగలడు. కొంపకు నిప్పు పెట్టి చలి మంట వేసాను అనగలడు మాయల మారి జగన్. అవినీతిలో ఆరితేరిన వ్యక్తి దశాబ్దం క్రితమే ఆర్థిక ఉగ్రవాదిగా కిరీటాన్ని అలంకరించుకున్న జగన్ రెడ్డి సౌర విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలలో అవినీతి పై వినయ విన్యాసాలు చెయ్యడం విడ్డురంగా వుంది. సెకి ఒప్పందానికి సంబంధించిన వివిధ అంశాలపై జగన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థయైన సెకితో, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన డిస్కామ్‌లు ఒప్పందం కుదుర్చుకున్నఒప్పందం అని,యూనిట్ రూ.2.49కే ఇస్తున్నారని,స్పెషల్ ఇన్సెంటివ్ కూడా ఇస్తున్నారని, వీటన్నింటివల్ల ఏడాదికి రూ.4,400 కోట్లు కలిసి వస్తాయని, ఒప్పదం ప్రకారం పాతికేళ్లకు లక్షల కోట్లు కలిసివచ్చేవని,ఇది రాష్ట్ర చరిత్రలోనే అతి తక్కువ ఖర్చుతో వచ్చే విద్యుత్ అని ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు లేకుండా ఇస్తున్నారని, ఇంత తక్కువకు విద్యుత్ తీసుకువస్తే శాలువా కప్పి సన్మానం చేయాల్సింది పోయి, విమర్శిస్తున్నారని, మంచి చేసిన వాడిపై రాళ్లు వేస్తున్నారని, అదానీపై నమోదైన కేసు వ్యవహారంలో ఎక్కడా తనపేరు లేదని, సిఎంగా ఉన్నంత మాత్రాన తనకు సంబంధం ఏమిటని. తనపై దుష్ప్రచారమే ధ్యేయంగా తప్పుడు వార్తలు రాస్తున్న రెండు మీడియా సంస్థలపై 100 కోట్ల రూపాయల మేరకు పరువునష్టం దావా వేస్తున్నట్లు తెలిపారు. తాను సంపద సృష్టిస్తే, చంద్రబాబు ఆవిరి చేసారని తాను ఏదో సౌర విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలలో రాష్ట్రాన్నిఉద్ధరించినట్లు నక్క విన్యాసాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూసారు. అబద్ధాలను అందంగా చెప్పడంలో జగన్ రెడ్డి సిద్ధహస్తుడు. అందులో ఆయనకు ఆస్కార్ అవార్డు ఇవ్వడం సముచితం. ఇంత తక్కువకు విద్యుత్ తీసుకువస్తే తనకు శాలువలు కప్పాలని, సన్మానాలు చేయాలని, అవార్డులు ఇవ్వాలని కోరుకోవడం సిగ్గుచేటు. ప్రజలు మొన్న జరిగిన ఎన్నికల్లో రెండు పంగనామాలతో అవార్డు ఇచ్చారు సరిపోలేదా? అయినా ఎందుకు సన్మానాలు చెయ్యాలి? అవార్డులు ఇవ్వాలి? 2021 మేలో సెకీ వేసిన వేలంలో యూనిట్ గరిష్ఠ ధర రూ.2.14 ఉంటే. మీరు రూ.2.49కు కొన్నందుకు శాలువాలు కప్పాలా? అదానీ వద్ద యూనిట్ రూ.1.99 చొప్పున గుజరాత్ కొనుగోలు చేస్తే అదే కంపెనీ నుంచి 50 పైసలు ఎక్కువకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా? ట్రాన్స్‌మిషన్ చార్జీల భారం అక్కడ ఎక్కడా లేకుంటే గుజరాత్‌కు ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ.1.99కే అదానీ ఇవ్వనందుకు మీకు అవార్డులు ఇవ్వాలా ? ట్రాన్స్‌మిషన్ చార్జీలు గరిష్ఠంగా యూనిట్‌కు రూ.1.70 పడతాయంటూ జగన్ జమానాలోని ఇంధన శాఖ అధికారులే చెబుతుంటే,ఎటువంటి చార్జీలూ లేవని అబద్ధాలు చెప్పినందుకు అవార్డులు ఇవ్వాలా?ఎవరూ కొనని విద్యుత్తును కొని బంపర్ ఆఫర్‌గా రూ.1,750 కోట్లు నేరుగా ముడుపులు తీసుకున్నందుకు సన్మానాలు చెయ్యాలా ? . అప్పటి ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్ అవినీతి చేశారని అమెరికా అధికారిక దర్యాప్తు సంస్థలు ఎఫ్‌బీఐ, ఎస్ఈసీ వెల్లడించినందుకు, ముడుపులు ముట్టాకే ఒప్పందాలు చేసుకున్నారని నివేదికలో వెల్లడించిందుకు అవార్డులు ఇవ్వాలా? గంగవరం పోర్టును అదానీకి రూ.640 కోట్లకు అమ్మేసినందుకు అవార్డులు ఇవ్వాలా? అదానీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి లేకపోతే, అమెరికా దర్యాప్తు సంస్థలు మీ మీద తప్పుడు ఆరోపణలు చేసి ఉంటే వారి మీద ఎందుకు దావావెయ్యడం లేదు?విద్యుత్తు కొనుగోళ్ల కుంభకోణం లో జగన్‌కు రూ.1,750 కోట్లు ముట్టాయని ఎఫ్‌బీఐ నివేదిక స్పష్టంగా వెల్లడిస్తే జగన్‌రెడ్డి ఈనాడు, ఆంధ్రజ్యోతిల పై విషం కక్కడం ఏమిటి? మీ ఆర్థిక నేరం ప్రపంచవ్యాప్తంగా పత్రికలలో ప్రచురితమైతే ఎఫ్‌బీఐతో పాటు అంతర్జాతీయ పత్రికలపై పరువునష్టం దావా వేయకుండా, కేవలం ఈనాడు,ఆంధ్రజ్యోతి పత్రికల పై దావా వేస్తాననడం ఏమిటి?జగన్ కుంభకోణాన్ని ఒక్క సాక్షి మీడియా తప్ప జాతీయ, అంతర్జాతీయ మీడియాతో పాటు లండన్ ఎకనమిస్ట్ వంటి ఆంగ్ల పత్రికలు కూడా ప్రచురించాయి. మరి ప్రపంచం గుర్తించిన మీ అవినీతి నేరాన్ని జగన్ ఖండించడం ఎవరిని మోసం చెయ్యడానికి? సౌర విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలలో అవినీతి జరిగిందని ఆంధ్రప్రదేశ్ నుంచి అమెరికా వరకు కేసు నమోదు అయి రచ్చ అవుతున్నది జగన్‌రెడ్డిమాత్రం ఇంకా బుకాయిస్తూ తన ముడు పుల బాగోతంపై పరదాలు కప్పే ప్రయత్నం చేస్తున్నారు .సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా -సెకీ తో ఒప్పందం చేసుకుంటే అదానీకి ఏం సంబంధం అంటూ జగన్ రెడ్డి అడ్డంగా వాదిస్తున్నారు. సౌర విద్యు త్తు కొనుగోలు పై అడ్డంగా దొరికి పోయినా నిజాలు దాచేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటు. జగన్ రెడ్డి దీనికి ముందు సమాధానం చెప్పాలి. సెకీతో ఒప్పందానికి ముందు పనిగట్టుకుని ప్రత్యేక విమానంలో తాడేపల్లికి 3 సార్లు అదానీ వచ్చి తనని ఎందుకు కలిశారు? ఒకవేళ విద్యుత్తు ఒప్పందం కోసం కాదని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అదానీ వచ్చారని ఆ విషయాన్ని జగన్ ఎందుకు బహిర్గతం చేయలేదు ఆనాడు ? ప్రపంచ కుబేరుల్లో ఒకరుగా పేరున్న అదానీ 3 నెలల్లో మూడుసార్లు రహస్యంగా కలవాల్సిన అవసరం ఏమిటి? పంప్డ్ స్టోరేజీ, డేటా సెంటర్‌ను అదానీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆనాడు సియం కార్యాలయం అధికారికంగా ఎందుకు ప్రకటించలేదు?ఆ భేటీల వెనుక వున్న మర్మం ఏమిటి? అమెరికా దర్యాప్తు సంస్థలు ఆ సందేహాలను నివృత్తి చేస్తూ స్కాముల కోసం స్కీమ్ లకు స్కెచ్ వేసి రాష్ట్రంపై లక్షల కోట్ల రూపాయల సోలార్ ఒప్పంద భారాన్ని జగన్ వేశారంటూ న్యూయార్క్ కోర్టులో అభియోగం మోపింది. జగన్ ముడుపుల బాగోతం కళ్ళకు కనిపిస్తున్నా అబద్ధాలు చెప్పడం, బుకాయించడం జగన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. జగన్ రెడ్డి అంతూ,పొంతూ లేని అత్యాశ యావద్భారతానికే తలవంపులు తెచ్చింది. సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందాల మాటున రూ.1750 కోట్లు మేత మేసిన జగత్ కంత్రి జగన్ రెడ్డి సాగించిన ముడుపుల బాగోతాన్ని అమెరికా దర్యాప్తు సంస్థ వెలుగులోకి తెచ్చింది. అధిక ధరలకు అదానీ కరెంటు కొనుగోలుకు ఒప్పందం చేసుకొన్న జగన్ రెడ్డి మూలంగా ప్రజల నడ్డి విరిగిన అదనపు భారం- అక్షరాలా రూ.1.10 లక్షల కోట్లు. క్విడ్ ప్రోకో పద్ధతిలో జగన్ రెడ్డి ఆదానితో లాలూచీపడి పోర్టులు,విద్యుత్ ఒప్పందాలు చేసు కున్నారు. ఆంధ్రప్రదేశ్ ను అదానీకి అప్పనంగా కట్టబెట్టేందుకు జగన్ రెడ్డి చీకటి ఒప్పందాలు చేసుకొన్నారు. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాల వల్ల డిసెంబర్ నుండి రాష్ట్ర ప్రజలు రూ.6072 కోట్ల విద్యుత్ భారాలు మోయాల్సిన పరిస్థితి దాపురించింది. మరో రూ.11,820 కోట్లను విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజల పై భారం వేయాల్సిన పరిస్థితి. ఒకపక్క చార్జీలు, పన్నుల భారాలు ప్రజలు మోస్తుంటే, అవినీతికి పాల్పడి అదానికి దాసోహమయిన జగన్ రెడ్డి మరో వైపు విద్యుత్తు చార్జీలు పెంచుతున్నారని మొసలి కన్నీరు కారుస్తూ ప్రజలను మభ్యపెడుతూ కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారు. సెకీతో రాష్ట్ర ఇంధన సంస్థలు కొనుగోలు ఒప్పందాలు చేసుకుంటే అదానీ ప్రస్తావన ఎందుకు వస్తుందని జగన్ అమాయకంగా ప్రశ్నిస్తు ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారు. కృష్ణపట్నం పోర్టులో 75 శాతం వాటాను 2020 అక్టోబరులో ఆదాని సంస్థ దర్శించుకుంది. మిగిలిన 25శాతాన్ని, 2021 ఏప్రిల్5వ తేదిన రూ.2800 కోట్లకు ఆదాని దక్కించుకుంది. గంగవరం పోర్టు లిమిటెడ్ రాష్ట్రప్రభుత్వానికి ఉన్న 10.4 శాతం ఈక్విటీని రూ.645.10 కోట్లకు అదాని సంస్థకు కట్టబెట్టి అదానీ ప్రదేశ్ గా మార్చారు రాష్ట్రాన్ని. అధికారాన్ని అడ్డం పెట్టుకొని జగన్ సృష్టించిన అవినీతికి యావత్ ఆంధ్రప్రదేశ్ బలైంది. విద్యుత్తు ఒప్పందాల అంశం జోలికి వెళ్లకుండా జగన్ చేసిన రూ 1,750 కోట్ల అవినీతి పై ఏసీబీ విచారణకు ఆదేశించాలి. స్వాహా పర్వాలతో రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసిన జగన్ రెడ్డి ని చట్టబద్ధంగా శిక్షించాలి.

# ప్రభుత్వానికి పట్టని రవాణా రంగం

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ పాలన కాలంలో, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఎన్నో కార్మిక చట్టాలు చేశారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల్లోని ఎన్నో ప్రకరణలు కార్మికుల సంక్షేమం గురించి తెలుపుతున్నాయి. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అంతస్తులోను, అవకాశాల్లోను సమానత్వాన్ని చేకూర్చడానికి, వారందరిలో వ్యక్తిగౌరవాన్ని పెంపొందించాలి అనే కోణంలో చట్టాల రూపకల్పన చేశారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా కార్మికుల సంక్షేమం ప్రభుత్వ భాద్యత కాదన్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ప్రాథమిక హక్కుల్లో కార్మికుల సంక్షేమం చట్టం ముందు అందరూ సమానులే, చట్టం ముందు సమానత్వాన్ని, చట్టం వల్ల సమాన రక్షణను భారత భూభాగంలోని ఏ వ్యక్తికీ నిరాకరించరాదు. పౌరులను జాతి, మత, కుల, లింగ, పుట్టుక, వారసత్వ, స్థిరనివాస ప్రాతిపదికన వివక్ష చూపరాదు. సంఘాలు, సంస్థలు స్థాపించుకోవడం, ప్రతి వ్యక్తి సర్వతోముఖాభివృద్ధి, ఉన్నతిని సాధించడానికి, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో తగిన సహకారం అందించడానికి, అవసరమైన సంఘాలు, సహకార సంఘాలు, సంస్థలు స్థాపించుకోవచ్చు. రహదారి రవాణా రంగం దేశ ప్రగతికి అత్యంత ముఖ్యమైనది, రవాణా మౌలిక సదు-పాయా లు దేశం యొక్క పురోగతికి వేగం మరియు సామర్థ్యాన్ని పెంచుతుంది.వస్తువులను రవాణా చేయడం మరియు పంపిణీ చేయడంలో నగరాల్లో నడుస్తున్న స్థానిక రవాణా కీలక పాత్ర పోషిస్తుంది. భారత దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్న రంగం రవాణా రంగం, అంతటి ప్రాధాన్యత కలిగిన రవాణా రంగానికి ప్రభుత్వాలు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవస్థలో రవాణా రంగం అతి కీలకమని గుర్తించిప్రభుత్వాలు తోడ్పాటు నిచ్చినట్లయితే ఈ రంగం పై ఆధారపడి జీవిస్తున్న ప్రజలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారు. రవాణా రంగంలో రోజురోజుకు కొత్త సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశించడంతో పాటు తో పాటు అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి, అందువల్ల ఆ మార్పులకు అనుగుణంగా సిబ్బందిని సిద్ధం చేయడం కష్టమవుతుంది. గత మూడు సంవత్సరాలుగా డీజిల్ పెట్రోల్, గ్యాస్ ధరలు డెబ్బై శాతం పెరగడంతో రవాణా రంగానికి గడ్డుకాలం ఏర్పడింది. మరోవైపు రవాణా, పోలీసు అధికారులు వేస్తున్న ఫైన్లు, చలాన్లు బాణాలై గుచ్చుకుంటున్నాయి. ఫైనాన్స్ కంపెనీలు పెనాల్టీలు, అధికవడ్డీల రూపంలో జలగలై రక్తం జుర్రేస్తున్నాయి. ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలు ఆగిన మూడు చక్రాల బతుకు బండిని చూసి వెక్కిరిస్తున్నాయి. వెరసి ఆటో వాలా బతుకు బండి ప్రయాణం అతుకుల గతుకుల్లో అస్తవ్యస్తంగా సాగుతోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక



పరిశ్రమలు పెద్దగా లేకపోవడంతో యువకులు, నిరుద్యోగులు ఉపాధి కోసం రాష్ట్రం విడిచి వలస వెళ్లే కన్నా ఉన్న ఊరిలో జీవించడం మేలు అన్న చందంగా చాలా మంది యువకులు నిరుద్యోగులు ఆటో రంగాన్ని ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో రవాణా రంగం అతి పెద్ద ఉపాధి కేంద్రంగా మారింది. ప్రతి జిల్లాలో సుమారు 50 వేల దాకా ఆటోలు ఉన్నాయి. వీటి మీద ఆధారపడి సుమారు 50 వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ప్రభుత్వం ఉపాధి చూపకపోయినా ఆటో నడపడం ద్వారా వచ్చే కాస్తంత ఆదాయంతో బతుకు బండిని లాగుతున్నారు. కరోనా తగ్గుముఖం పట్టి ఇప్పుడిప్పుడే ఆటో డ్రైవర్లు కోలుకుంటుండగా పోలీసులు, ఆర్‌టిఏ అధికారులు చలాన్ల పేరుతో అస్త్రాలను ఎక్కుపెడుతున్నారు. అసలే పెంచిన పెట్రోల్ డీజిలు ధరలు ఆటో డ్రైవర్ల నడ్డి విరుస్తుండగా మరో వైపు అధికారుల వేధింపులు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు పరిస్థితి తయారయింది. కొత్తగా ప్రవేశ పెట్టిన వాహనాల చట్టాలను అనుసరించి జరిమానాల ఛార్జీలు రూ.5 వేల నుంచి రూ. 10 వేలకు మించి ఉండడంతో నెలంతా సంపాదించిన సొమ్ము ఫైన్లకే చెల్లించాల్సి వస్తుంది. దీనితో ఫైనాన్స్ కింద వాహనాన్ని తెచ్చుకుని నిర్వహించే డ్రైవర్ల పరిస్థితి మరింత దుర్భరం గా మారుతోంది. వచ్చినదంతా చలాన్లకే చెల్లించాల్సి రావడంతో నెలనెలా ఫైనాన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన కంతులు పెండింగ్ పడుతున్నాయి. ఏ ఒక్క నెలకంతు గడువు కాలంలో చెల్లించకపోయినా రూ.వందలు, వేలు పెనాల్టీ పేరుతో ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. లేదంటే బండిని సీజ్ చేసి గోడౌనుకు తరలిస్తున్నారు. దాదాపు 70 శాతం మంది ఆటో డ్రైవర్లు ఫైనాన్స్ కంపెనీలో లోన్లు తీసుకుని నడుపుతున్నారు. జిల్లాలో పదుల సంఖ్యలో అక్కడక్కడా ఆటో జీవనం సాగించలేక అప్పుల బాధతో బలవన్మరణాలకు పూనుకున్న ఘటనలూ తారసపడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితులు కుదుట పడే వరకు వారి పట్ల అధికారులు వేధింపులు, ఫైనాన్షియర్ వేధింపులు లేకుండా అండగా నిలిచి అదుకోవాలని ఆటో డ్రైవర్లు కోరుతున్నారు. దేశీయ రవాణా అనేది దేశ ఆర్థిక వృద్ధికి కీలకం, రవాణా సమస్యలు మరియు మౌలిక సదుపాయాల జాప్యాలు దేశం యొక్క పురోగతిని ప్రభావితం చేస్తాయని, భారతదేశానికి చాలా వేగవంతమైన మరియు సమర్థవంతమైన రవాణా వ్యవస్థలు అవసరం. ప్రభుత్వాలు పర్యావరణ అనుకూలమైన, అధిక వేగం మరియు సమర్థవంతమైన రవాణా వ్యవస్థలు చేపడితే అప్పుడే దేశం యొక్క వేగవంతమైన వృద్ధికి దారి తీస్తుంది. లారీ యజమానులు, డ్రైవర్లు మరియు లోడ్‌మెన్ సరుకులను నిర్వహించడంలో మరియు రవాణా చేయడంలో విశేషమైన సేవ అందిస్తున్నారు వారికి ప్రభుత్వం మౌలిక మరియు కనీస సౌకర్యాలు కల్పించాలి. భద్రతా చర్యలపై డ్రైవర్లకు అవగాహన కల్పించాల్సిన గురుతర బాధ్యత లారీ యజమానులు, ప్రభుత్వంపై ఉంది, డ్రైవర్లకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తే ప్రమాదాలు తక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయి. అధిక శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల కారణంగానే జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని నిపుణులు చెబుతున్నారు. రోడ్డు భద్రతపై ప్రజలందరికీ అవగాహన కల్పించేలా ప్రతి యేటా వారోత్సవాల పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 'రోడ్డు భద్రత-ప్రతి ఒక్కరి బాధ్యత' అనే నినాదం మాటలకే పరిమితమవుతోంది. రయ్ రయ్ మంటూ వేగంగా దూసుకెళుతుండడం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలను పాటించాల్సిన బాధ్యత వాహనదారులపై ఉంది. నిబంధనలు పాటించడం లేదని విషయం ఇటీవల జరిగిన ప్రమాదాలు పరిశీలిస్తే తెలుస్తోంది. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం మానవ తప్పిదం అయితే, రోడ్లు, ఫ్లైఓవర్లను ఇంజనీరింగ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించకపో వడం ఆయా ప్రభుత్వ శాఖలది తప్పు. ఎవరో చేస్తున్న తప్పును మరొకరు బలవుతున్న పరిస్థితులు రోడ్డు ప్రమాదాల వల్ల స్పష్టంగా తెలుస్తోంది. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప తర్వాత మళ్లీ ఆ విషయానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. చాల నగరాలలో ఫ్లైఓవర్ల నిర్మాణంలో డిజైన్ లోపం ఉందనే విషయాన్ని రోడ్డు భద్రత అంశంపై పనిచేస్తున్న నిపుణులు స్పష్టం గా చెబుతున్నారు. దీనిపై సలహాలు, సూచనలు ఇస్తున్నా వాటిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇంజనీరింగ్ తప్పిదాలు, రోడ్డు భద్రతా నిబంధనలను పాటించకపోవడంవల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్నిచోట్ల రోడ్లు, ఫ్లైఓవర్ల నిర్మాణంలో ఇంజనీరింగ్ తప్పిదాలు చాలా ఉంటున్నాయి. ప్రమాదాల పట్ల ప్రజ ల్లో అవగాహన కలిగిస్తూ రోడ్డు నిబంధనలను పాటించాలనే విషయాన్ని గుర్తుచేస్తూ ప్రత్యేక రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించాలి. అలాగే ట్రక్కు, రవాణా డ్రైవర్లకు ప్రతి పదిహేను కిలోమీటర్లకు టీ, కాఫీ, మంచినీరు, మజ్జిగ, లస్సి, బిస్కెట్, బ్రెడ్ బేకరీ ఐటమ్స్ అందుబాటులో ఉండాలి. ప్రతి యాభై కిలోమీటర్లకు కనీసం మూడు క్యాంటిన్లు ఉండేట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. క్యాంటీన్ సహకార సంస్థ ద్వారా లేదా నిరుద్యోగులకు ఉపాధి పెంచే విధంగా ఎవరు ముందుకు రాని పక్షంలో ధార్మిక సంస్థలకు, ఎన్జీఓలకు ఇస్తే మంచిది. ఎక్కడా మంచినీరు లభించదు. టోల్గేట్ దగ్గర మంచినీటికి 25 నుంచి 30 రూపాయలు పెట్టి కొనాల్సిందే. అలాగే టీ, కాఫీ తినుబండారాలు అధిక రేట్లకు అమ్ముతున్నా పట్టించుకునే వారు లేరు. డ్రైవర్లకు మంచి ఆరోగ్య అలవాట్లు నేర్పితే మంచిది. డ్రైవర్ల యొక్క సంక్షేమం కొరకు నిధిని ఏర్పాటు చేయాలి. ప్రమాదవశాత్తు చనిపోయిన డ్రైవర్ మరియు క్లినర్ కుటుంబాలకు సత్వరమే పింఛను వచ్చేట్లు చట్టం తేవాలి. బస్తి మొహల్లా, గడప గడపకు డాక్టర్లను పంపుతున్న ప్రభుత్వాలు డ్రైవర్ క్లినర్ లకు ప్రత్యేక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి సుఖవ్యాధులు, చెడుఅలవాట్లు, సంక్రమిత వ్యాధులు, అంటురోగాలపై అప్రమత్తత చేస్తే కొంతమేరకు వారికి జరిగే నష్టాన్ని నివారించవచ్చు. నైట్ షెల్టర్లు, పట్టణాల్లో టాయిలెట్ సౌకర్యం ఏర్పరచాలి. ఆర్టీఏ కార్యాలయాల ఆధ్వర్యంలో వాహనదారులు రోడ్డుపైకి వెళ్లినప్పుడు ఏ నిబంధనలు పాటించాలనే అంశంపై కరపత్రం, ప్రచార సాధనాల ద్వారా చెప్పించాలి. వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా లేకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఏ రోడ్డుపై ఎలా వెళ్లాలి? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి నిబంధనలు అమలు చేస్తున్నాయనేఅంశాలు తెలియజేసి ప్రమాదాలకు దూరంగా ఉండేట్లు చూడాలి

డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు
9989988912

## ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం.. : గవర్నర్‌ను కలిసిన 'మహాయుతి' నేతలు

ముంబై: మహారాష్ట్రలో 'మహాయుతి' కూటమి కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఎన్నికైన దేవేంద్ర ఫడ్నవిస్ కూటమి భాగస్వాములైన ఏక్నాథ్ షిండే , అజిత్ పవార్ తో కలిసి గవర్నర్ రాధాకృష్ణన్ను రాజ్భవన్లో బుధవారం మధ్యాహ్నం కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు.

దీనికి ముందు, బుధవారం ఉదయం విధాన్ భవన్లో జరిగిన మహారాష్ట్ర బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా దేవేంద్ర ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను గుజరాత్ మాజీ మంత్రి, బీజేపీ కేంద్ర పరిశీలకులు విజయ్ రూపాని అధికారికంగా ప్రకటించారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కూడా కేంద్ర పరిశీలకులుగా హాజరయ్యారు.

బీజేపీ ఎల్పీ నేతగా ఫడ్నవిస్ ఎన్నికతో మూడోసారి ముఖ్యమంత్రిగా ఆయన పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగగమైంది.

గురువారంనాడు ముంబైలోని ఆజాద్ గ్రౌండ్స్లో ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్యమంత్రులుగా ఏక్నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేస్తారని బీజేపీ వర్గాల సమాచారం.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరుగగా, ఫలితాలు నవంబర్ 23న వెలువడ్డాయి. 'మహాయుతి' కూటమి అత్యధిక సీట్లతో ఘనవిజయం సాధించింది. కూటమిలోని ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 132 సీట్లతో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది.

దీంతో ఈసారి సీఎం పదవిని తమ పార్టీనే చేపట్టాలని, తద్వారా మహారాష్ట్రలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. బీజేపీ పెద్దల నిర్ణయానికి కట్టుబడి ఉంటామని షిండే ప్రకటించడంతో ప్రభుత్వం ఏర్పాటులో తలెత్తిన ప్రతిష్టంభనకు తెరపడింది.



## నేడు మహా సీఎంగా ఫడణవీస్

# ప్రమాణ స్వీకారం

### బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక

- కేంద్ర పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ హాజరు
- శాసనసభలో మహాయుతి కూటమికి కూడా ఆయనే నేతృత్వం
- ఉప ముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ శిందే , అజిత్ పవార్
- ప్రధాని మోడీ సహా ఎన్డీయే కీలక నేతలు ప్రమాణ స్వీకారానికి హాజరు



ముంబయి: మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా భాజపా సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ పేరు ఖరారైంది. ఈమేరకు బుధవారం జరిగిన భాజపా కోర్ కమిటీ సమావేశంలో ఫడణవీస్ పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. డిసెంబరు 5న ఆయన మహారాష్ట్ర సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపాయి.

కోర్ కమిటీ భేటీ తర్వాత ముంబయిలోని విధాన్ భవన్లో భాజపా శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా ఉన్న నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ హాజరయ్యారు. సీఎం ఎంపికపై పార్టీ ఎమ్మెల్యేలతో వారు చర్చించారు. అనంతరం భాజపా శాసనసభాపక్ష నేతగా దేవేంద్ర ఫడణవీస్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాసనసభలో మహాయుతి కూటమికి కూడా ఆయనే నేతృత్వం వహించేందుకు పార్టీల మధ్య అంగీకారం కుదిరిందట. దీంతో సీఎంగా ఫడణవీస్ ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైందని సదరు వర్గాలు తెలిపాయి.

గురువారం ఆజాద్ మైదానంలో ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రధాని మోదీ సహా ఎన్డీయే కీలక నేతలు హాజరుకానున్నారు. సీఎంగా ఫడణవీస్తో పాటు శివసేన నేత ఏక్నాథ్ శిందే ), ఎన్సీపీ నేత అజిత్ పవార్ ( ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. కాగా.. బుధవారం ఈ సాయంత్రం ఈ ముగ్గురు నేతలు కలిసి రాష్ట్ర గవర్నర్తో సమావేశం కానున్నారు.

288 శాసనసభ స్థానాలు ఉన్న మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఏకంగా 230 స్థానాలతో భారీ మెజార్టీ దక్కించుకుంది. అయితే, ఆ తర్వాత ప్రభుత్వం ఏర్పాటుపై కూటమిలో ప్రతిష్టంభన నెలకొంది. సీఎం ఎంపిక, శాఖల కేటాయింపులపై భాజపా, శివసేన, ఎన్సీపీల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించని ఏక్నాథ్ శిందే, హోంశాఖ కేటాయించాలని పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి. దీంతో కేంద్రంలోని భాజపా అధిష్ఠానం రంగంలోకి దిగి బుజ్జగింపులు మొదలుపెట్టింది. చివరకు ఆ చర్చలు ఫలించినట్లు తెలుస్తోంది.మరోవైపు, సీఎంగా భాజపా నేతే ఉంటారని ముందునుంచీ ప్రచారం జరిగినా ఫడణవీస్ స్థానంలో ఇంకెవరినైనా తీసుకుంటారా? అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ, పార్టీ అధిష్ఠానం మాత్రం ఆయన వైపే మొగ్గు చూపింది. దీంతో ముఖ్యమంత్రిగా మూడోసారి ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. అంతకుముందు ఫడణవీస్ 2014 నుంచి 2019 వరకు సీఎంగా వ్యవహరించారు. 2019లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ అప్పటి రాజకీయ పరిస్థితుల వల్ల 5 రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది.

## దక్షిణ కొరియా అధ్యక్షుడిపై

# అభిశంసన తీర్మానం

- పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రతిపక్షాలు
- శుక్రవారం లోపు ఓటింగ్‌కు తీసుకురావచ్చే అవకాశం



సియోల్: దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ పై ఆ దేశ పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీలు అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఇది గట్టెక్కాలంటే పార్లమెంటులో మూడింట రెండు వంతుల సభ్యుల మద్దతు అవసరం. కనీసం ఆరుగురు రాజ్యాంగ న్యాయమూర్తులు దీనికి అనుకూలంగా ఓటు వేయాల్సి ఉంటుంది. దక్షిణకొరియా పార్లమెంట్లో 300 మంది సభ్యులు ఉన్నారు. ఒకవేళ అధ్యక్షుడు అభిశంసనను గట్టెక్కాలంటే 200 మంది సభ్యుల మద్దతు అవసరం. ఈ తీర్మానాన్ని శుక్రవారం లోపు ఓటింగ్కు తీసుకురావచ్చని డెమోక్రటిక్ పార్టీ శాసనసభ్యుడు కిమ్ యోంగ్-మిన్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ.. దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ మంగళవారం సాయంత్రం ఎమర్జెన్సీ మార్షల్ లా విధించిన విషయం తెలిసిందే. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో యూన్ సుక్ తన ప్రకటనను విరమించుకున్నా.. ఆయన తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈనేపథ్యంలో మార్షల్ లా అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా.. పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మార్షల్ లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. తాజాగా ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ దక్షిణ కొరియా అధ్యక్షుడిపై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. కాగా యూన్ సుక్ యోల్ దక్షిణ కొరియా అధ్యక్ష పదవి నుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు ఆయన సీనియర్ సలహాదారులు, కార్యదర్శులు చెబుతున్నారు.

## అన్ని రకాల టికెట్లపై

# ఏటా రూ.56,993 కోట్ల రాయితీ

- రూ.100 రైల్వే టికెట్‌లో.. రూ.46 కేంద్రమే భరిస్తోంది
- లోక్‌సభలో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



డిల్లీ: పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. తాజాగా జరిగిన లోక్సభ సమావేశాల్లో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక విషయాలు వెల్లడించారు. అన్ని రకాల టికెట్లపై ఏటా రూ.56,993 కోట్ల రాయితీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. ప్రతి రైల్వే టిక్కెట్పై భారత రైల్వే 46 శాతం రాయితీ ఇస్తోంది. ఒక్కో ప్రయాణికుడు టికెట్పై రూ.100 వెచ్చించాల్సిన చోట రూ.54 మాత్రమే ఖర్చు పెట్టేలా చూస్తున్నాం. ఈ రాయితీ అన్ని తరగతుల ప్రయాణికులకు వర్తింపజేస్తున్నాం అని వివరించారు. అత్యంత వేగవంతమైన రైల్వే సేవలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

భుజ్, అహ్మదాబాద్ల మధ్య ఇప్పటికే నమో భారత్ రైలు సేవలను ప్రారంభించాం. ఈ రెండు ప్రాంతాల మధ్య 359 కిలోమీటర్లు ఉండగా.. కేవలం 5 గంటల 45 నిమిషాల్లో గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు. భారత రైల్వే అందిస్తున్న సౌకర్యాలపై ప్రయాణికులు సంతృప్తి చెందుతున్నట్లు భావిస్తున్నాం అని కేంద్రమంత్రి పేర్కొన్నారు.



# సంభల్‌కు నో ఎంట్రీ!

- ఘాజీపూర్ వద్ద రాహుల్‌కు అడ్డుకున్న పోలీసులు
- తన రాజ్యాంగ హక్కును కాలరాస్తున్నారని రాహుల్ ధ్వజం
- స్థానికేతరుల ప్రవేశంపై ఆంక్షలున్నాయన్న పోలీసులు

ఘాజీపూర్ : ఉత్తరప్రదేశ్లో ఇటీవల అల్లర్లు జరిగిన సంభల్లో బాధితులను పరామర్శించేందుకు బయల్దేరిన లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ సారథ్యంలోని కాంగ్రెస్ బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఆ బృందంలో ఎంపీ ప్రియాంకా గాంధీతోపాటు యూపీకి చెందిన మరో ఐదుగురు ఎంపీలు ఉన్నారు. స్థానికేతరుల ప్రవేశంపై ఆంక్షలున్న నేపథ్యంలో ఘాజీపుర్ సరిహద్దు వద్ద కాంగ్రెస్ ఎంపీల వాహనాలను యూపీ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రాహుల్ సారథ్యంలోని కాంగ్రెస్ బృందం ఘాజీపుర్ నుంచి దిల్లీకి వెనుదిరిగింది.అంతకుముందు, తానొక్కడిని అయినా వెళ్లేందుకు సిద్ధమని, అయినా కూడా పోలీసులు అనుమతించడం లేదని రాహుల్ ఆరోపించారు. సంభల్లో ఏం జరిగిందో చూడటానికి వెళ్లాలని అనుకున్నట్లు చెప్పారు. బాధితులను కలవాలని వెళ్తుండగా తన రాజ్యాంగ హక్కును కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని అంతం చేసే ఘటనలు కొనసాగుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు తమ పోరాటం ఆగదని తేల్చిచెప్పారు. లోక్సభలో ప్రతిపక్ష నేతగా సంభల్ వెళ్లేందుకు తనకు రాజ్యాంగపరమైన హక్కు ఉందన్నారు రాహుల్ గాంధీ.

**కట్టుదిట్టమైన భద్రత :** రాహుల్ బృందం పర్యటన నేపథ్యంలో ఈ ఉదయం నుంచే దిల్లీ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఘాజీపుర్ సరిహద్దు వద్ద భారీగా బలగాలను మోహరించారు. బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేతలు వాహనాల్లో అక్కడికి చేరుకోగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ స్తంభించింది.

**ఇదీ వివాదం :** ఉత్తరప్రదేశ్లోని సంభల్ జిల్లాలో మొగలుల కాలం నాటి మసీదు ఉన్న స్థలంలో ఆలయం ఉందని కొందరు హిందువులు స్థానిక కోర్టులో పిటిషన్ వేశారు. విచారణ జరిపిన కోర్టు మసీదులో సర్వే జరపాలని ఆదేశాలిచ్చింది. గతనెల 24న మసీదులో రెండోసారి సర్వే జరుగుతున్న సమయంలో అల్లర్లు చెలరేగాయి. స్థానికులు కొందరు పోలీసులపై రాళ్లు రువ్వి, వాహనాలకు నిప్పు పెట్టారు. పరిస్థితిని అదుపు చేయటానికి పోలీసులు జరిపిన కాల్పుల్లో ఐదుగురు మృతి చెందారు. అనేకమంది గాయపడ్డారు. మళ్లీ అలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం సంభల్లో ఆంక్షలు విధించింది. స్థానికేతరులు రాకుండా 163 సెక్షన్ అమలు చేస్తున్నారు. రాహుల్ పర్యటన నేపథ్యంలో సంభల్ జిల్లా అధికారులు గౌతమ్ బుద్ధనగర్, గజియాబాద్, అమ్రోహ, బులంద్షహర్ పోలీసులకు లేఖ రాశారు. సరిహద్దుల్లోనే రాహుల్ను అడ్డుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ బృందాన్ని ఘాజీపుర్లోనే పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా సంభల్కు స్థానికేతరులెవరూ రావొద్దని జిల్లా కలెక్టర్ ఆంక్షలు విధించారు. ఇటీవల సమాజ్వాదీ అధినేత అఖిలేష్ యాదవ్ సారథ్యంలోని బృందం అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని మధ్యలోనే అడ్డుకొని వెనక్కి పంపారు.

# సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌పై హత్యాయత్నం

- గోల్డెన్ టెంపుల్ వద్ద కాల్పులు
- స్వర్ణ దేవాలయంలో శిక్ష అనుభవిస్తున్న పంజాబ్ మాజీ ఉపముఖ్యమంత్రి



అమృతసర్ : పంజాబ్ మాజీ డిప్యూటీ సీఎం, అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్బీర్ సింగ్ బాదల్పై హత్యాయత్నం జరిగింది. అమృతసర్లోని స్వర్ణదేవాలయం ద్వారం వద్ద సుఖ్బీర్ సింగ్ బాదల్పై అతి సమీపం నుంచి ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. తుపాకీ గురితప్పడం వల్ల సుఖ్బీర్ సింగ్ ప్రాణాలతో తప్పించుకున్నారు. నిందితుడు కాల్పులు జరపడానికి గల కారణాలు తెలియరాలేదు.

అసలేం జరిగిందంటే?

శిక్షలో భాగంగా స్వర్ణ దేవాలయ ప్రవేశద్వారం వద్ద సుఖ్బీర్ చక్రాల కుర్చీపై కూర్చొని సేవాదార్ (కాపలాదారుడు)గా ఉండగా ఓ వృద్ధుడు ఆయన దగ్గరకు వచ్చాడు. కొన్ని అడుగుల దూరంలోనే ఉన్న అతడు ప్యాంట్ జేబులోంచి తుపాకీ తీసి సుఖ్బీర్పై కాల్పులు జరిపాడు. గమనించిన అతడి వ్యక్తిగత సిబ్బంది వెంటనే వృద్ధుడిని అడ్డుకుని పక్కకు తీసుకెళ్లడం వల్ల ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో సుఖ్బీర్ బాదల్కు ఎలాంటి హాని జరగలేదు. భద్రతా సిబ్బంది అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నిందితుడిని నారైన్ సింగ్ చౌరాగా గుర్తించారు. అతడు గతంలో బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ అనే ఉగ్ర ముఠాలో పనిచేసినట్లు పలు మీడియాల్లో కథనాలు వస్తున్నాయి.

శిరోమణి అకాలీదళ్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సుఖ్బీర్ సింగ్ బాదల్ మతపరమైన తప్పిదాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. 2007-17 మధ్య కాలంలో పార్టీతో పాటు వారి ప్రభుత్వం రాజకీయంగా తప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్లు అకాల్ తఖ్త్ నిర్ధరించింది. ఈ విషయంలో పార్టీ చీఫ్ సుఖ్బీర్ను దోషిగా తేల్చింది. సేవకుడిగా అమృతసర్లోని స్వర్ణదేవాలయంలో పాత్రలు, బూట్లు శుభ్రం చేయాలని ఆదేశించింది. అంతేకాకుండా శిరోమణి అకాలీదళ్ పార్టీ చీఫ్గా ఉన్న ఆయన రాజీనామాను ఆమోదించి, ఆరు నెలల్లోగా పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని సూచించింది. దీంతో ఆయన మంగళవారం నుంచి ఈ శిక్షను అనుభవిస్తున్నారు. చేసిన తప్పులను అంగీకరిస్తున్నట్లు రాసి ఉన్న ఓ చిన్న బోర్డును మెడలో వేసుకుని, చేతిలో ఈటెను ధరించి సేవాదార్గా పనిచేస్తున్నారు. ఆ శిక్ష అనుభవిస్తున్న సమయంలో బుధవారం కాల్పులు జరిగాయి.

# అమెరికా చిప్ పరిశ్రమకు చైనా షాక్

- ఇప్పటికే చైనాతో వాణిజ్య యుద్ధం తీవ్రతరం
- మరికొన్ని రోజుల్లో అధికారం చేపట్టనున్న అమెరికాలో ట్రంప్
- ఆర్థిక, వాణిజ్య, టెక్ అంశాలను ఆయుధాల వలే వాడుతోందని చైనా ఆరోపణలు



బీజింగ్ : చైనా లోని కంప్యూటర్ చిప్స్ తయారీ పరిశ్రమపై అమెరికా ఆంక్షలు విధించిన కొన్ని గంటల్లోనే బీజింగ్ తీవ్రంగా స్పందించింది. అరుదైన మూలకాలతో తయారుచేసే వస్తువును అమెరికాకు ఎగుమతి చేయకూడదని బ్యాన్ విధించింది. ముఖ్యంగా సైనిక, పౌర అవసరాలకు వినియోగించే గాలియం, జెర్మేనియం, యాంటీమోనీ, సూపర్ హార్డ్ పదార్థాలకు ఈ నిషేధం వర్తించనుంది. ఇక గ్రాఫైట్ ఎగుమతుల అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ మంగళవారం వెల్లడించింది. తమ దేశ ప్రయోజనాలు, జాతీయ భద్రతను దృష్టిలోపెట్టుకొని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించింది. అమెరికా జాతీయ భద్రతను సాకుగా చూపి.. ఆర్థిక, వాణిజ్య, టెక్ అంశాలను ఆయుధాల వలే వాడుతోందని చైనా ఆరోపించింది.

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ మరో నెలలో బాధ్యతలు చేపట్టనున్న వేళ చైనాతో వాణిజ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరుగుతున్నాయి. కొత్త ఆంక్షల జాబితాలో ఉన్నవాటిని ఎగుమతి చేసే సంస్థలు ఇక కచ్చితంగా వాటి అంతిమ వినియోగదారు పేరును ప్రభుత్వానికి వెల్లడించాల్సి ఉంటుంది. దీంతో అమెరికా ఆయుధ తయారీ సంస్థల్లో చైనాపై ఆధారపడిన వాటిని గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా అరుదైన ఖనిజాల అన్వేషణలో చైనా చాలా ముందుంది.

తాజాగా అమెరికా దాదాపు 24 రకాల సెమీకండక్టర్ తయారీ పరికరాలు, మూడు రకాల సాఫ్ట్వేర్ టూల్స్ను చైనాకు ఎగుమతి చేయడంపై ఆంక్షలు విధించింది. ఇవన్నీ చిప్స్ తయారీకి వినియోగిస్తారు. దీంతోపాటు చైనా ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేస్తున్నాయంటూ మరో 140 కంపెనీలను అగ్రరాజ్యం బ్లాక్ లిస్టో చేర్చింది.

జెర్మేనియం అనేది జింక్, కోల్ ఫ్లైయాష్ ఉపఉత్పత్తి. దీనిని చైనానే అత్యధికంగా 60శాతం ఎగుమతి చేస్తుంది. ఆ తర్వాత స్థానంలో కెనడా, ఫిన్లాండ్, రష్యా, అమెరికా ఉన్నాయి. ఇక గాలియంను జింక్, బాక్సైట్ ఖనిజ ఓర్లో లభిస్తుంది. ఇది 80శాతం చైనాలోనే ఉత్పత్తి అవుతోంది.

# ఏడాదిలో 300 మందికి పైగా మరణశిక్షలు

- అమలు చేసిన సౌదీ అరేబియా..
- ఆందోళన వ్యక్తం చేస్తున్న మానవ హక్కుల సంస్థలు..
- మాదక ద్రవ్యాల అక్రమ రవాణ, ఉగ్రవాద కేసుల్లో నిందితులే అధికం.



సౌదీ : సౌదీ అరేబియా ఈ ఏడాదిలో 300 మందికి పైగా ఖైదీలకు మరణశిక్ష విధించింది. మంగళవారం మరో నలుగురికి ఉరిశిక్ష విధించినట్లు అక్కడి మీడియా వెల్లడించింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడిన ముగ్గురికి, హత్య నేరంలో ఒకరికి శిక్షని అమలు చేసింది. ఆ దేశ స్టేట్ మీడియా లెక్కల ఆధారంగా.. ఈ ఏడాది ఇప్పటి వరకు 303 మందికి మరణశిక్ష విధించినట్లు తెలుస్తోంది.

రాజరిక పాలనలో ఉన్న సౌదీలో సెప్టెంబర్ చివరినాటికి 200 మందికి మరణశిక్ష అమలు చేసింది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకారం, 2023లో చైనా, ఇరాన్ తర్వాత సౌదీ అరేబియా ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ఖైదీలకు మరణశిక్ష విధించింది. 2022లో ఇవి 196గా ఉన్నాయి. 2023లో 170 మందికి మరణశిక్షను అమలు చేసింది. ఇలా మరణశిక్షల్ని విధించడాన్ని మానవహక్కుల సంస్థలు తప్పుబడుతున్నాయి. జీవించే హక్కు పట్ల సౌదీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హక్కుల సంస్థలు మండిపడుతున్నాయి. 2022లో క్రౌన్ ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్ ది అట్లాంటిక్తో మాట్లాడుతూ.. కొన్ని ప్రత్యేకమైన కేసుల్లో తప్పితే, పలు కేసుల్లో మరణశిక్షను తొలగించిందని చెప్పారు.

అయితే, అందుకు విరుద్ధంగా మరణశిక్షల లెక్కలు పెరిగిపోతున్నట్లు హక్కుల సంస్థలు చెబుతున్నాయి. 1990కి ముందు ఈ శిక్షల గణాంకాలు అస్పష్టంగా ఉన్నప్పటికీ..పవిత్ర మక్కాపై ఇస్లామిస్ట్ మిలిటెంట్ల అటాక్ తర్వాత 1980లో 63 మందికి శిరచ్ఛేదం చేసినట్లు ది వాషింగ్టన్ పోస్ట్ నివేదించింది. ప్రజాశాంతిని కాపాడటానికి మరణశిక్షలు అవసరమని గతంలో సౌదీ పేర్కొంది.

మంగళవారం నాటికి ఈ ఏడాది మరణశిక్షల్లో 103 మంది మాదక ద్రవ్యాల అక్రమ రవాణాతో సంబంధం ఉన్న వారు, 45 మంది ఉగ్రవాద కేసుల్లో దోషులుగా ఉన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా నేరస్తులకు ఉరిశిక్షపై ఉన్న మూడేళ్ల తాత్కాలిక నిషేధాన్ని సౌదీ 2022లో ముగించింది.

సౌదీ అరేబియా 113 మంది విదేశీయులను కూడా ఉరితీసింది. ఇది ఓ రకంగా రికార్డుగా చెప్పబడుతుంది. సౌదీ అరేబియా 2015లో కింగ్ సల్మాన్ బిన్ అబ్దులాజీజ్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 1,000 మందికి పైగా ఉరిశిక్షలను అమలు చేసింది.

2022 మార్చిలో తీవ్రవాద నేరారోపణల కోసం ఒకే రోజు 81 మందిని ఉరితీశారు. దీనిపై అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు వచ్చాయి.

## పాలస్తీనా ఆక్రమణను వ్యతిరేకిస్తూ ఐరాసలో తీర్మానం

- తమ భూభాగాన్ని ఇజ్రాయెల్ దళాలు వీడాలంటూ సమితి లో డిమాండ్
- అనుకూలంగా ఓటు వేసిన భారత్

పాలస్తీనా : తమ భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించుకోవడం చట్ట విరుద్ధమని ప్రకటించాలని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని పాలస్తీనా కోరుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయెల్ దళాలు వీడాలంటూ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టారు. 1967 నుంచి తూర్పు జెరూసలెం సహా పలు ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్రమించడంపై శాంతియుత పరిష్కారం కోరుతూ ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానంపై ఐరాసలో ఓటింగ్ నిర్వహించారు. కాగా దీనికి అనుకూలంగా భారత్తో సహా 157 దేశాలు ఓటు వేశాయి. అమెరికా, ఇజ్రాయెల్, అర్జెంటీనా సహా ఇతర 8 దేశాలు ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటేశాయి.

కాగా ఉక్రెయిన్, ఉరుగ్వే, పరాగ్వే, జార్జియా, ఈక్వెడార్, చెకియా, కామెరూన్ వంటి దేశాలు ఓటింగ్కు దూరంగా ఉన్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ముగింపు పలికి, శాశ్వత శాంతిని నెలకొల్పాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో భారత్ పునరుద్ఘాటించింది. ఇజ్రాయెల్ ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో సైనిక దాడులు, విధ్వంసం, ఉగ్రవాద, హింసాత్మక చర్యలను తక్షణమే నిలిపివేయాలని ఈ తీర్మానం స్పష్టం చేసింది. ఆ ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయెల్ను డిమాండ్ చేసింది.

1947లో అప్పటికి బ్రిటిష్ పాలనలో ఉన్న పాలస్తీనాను రెండుగా విభజించి.. అరబ్బులకు పాలస్తీనా, యూదులకు ఇజ్రాయెల్ ఏర్పాటుచేయాలని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానించింది. అప్పటికి బ్రిటీషర్ల అధీనంలో ఉన్న భూభాగంలో 55 శాతం ఇజ్రాయెల్కు, 45 శాతం పాలస్తీనాకు ఇవ్వాలని నిర్ణయించారు. యూదులు ఈ ప్రతిపాదనకు అంగీకరించగా, పాలస్తీనావాసులు ససేమిరా అన్నారు. దీంతో ఐరాస ప్రతిపాదన అమలుకు నోచుకోలేదు. ఇంతలో ఇజ్రాయెల్ యూదులు అధికంగా ఉండే ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించుకుంది. వెంటనే చుట్టూ ఉన్న ఇతర అరబ్ దేశాలతోపాటు పాలస్తీనీయులు ఇజ్రాయెల్పై యుద్ధం ప్రకటించారు.ఆ యుద్ధంలో ఇజ్రాయెల్ నెగ్గి.. మరింత భూభాగాన్ని సొంతం చేసుకుంది.

# బంగ్లాదేశ్‌లో ఉగ్రదాడులకు అవకాశం

### తమ పౌరులకు ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసిన యూకే...



ఢాకా : బంగ్లాదేశ్లో ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉందని యూకే హెచ్చరించింది. తమ పౌరులు ఆ దేశానికి ప్రయాణించకుండా హెచ్చరికలు జారీ చేసింది. మంగళవారం యూకే ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది. రద్దీగా ఉండే ప్రాంతాలు, మతపరమైన భవనాలు, రాజకీయ ర్యాలీలు వంటి వాటిలో పాటు విదేశీ పౌరులు సందర్శించే ప్రదేశాలతో సహా తీవ్రవాద దాడులు విచక్షణారహితంగా జరగవచ్చు అని యూకే తెలిపింది.

బంగ్లాదేశ్లో ఇటీవల కాలంలో మైనారిటీలపై , ముఖ్యంగా హిందువులపై దాడులు పెరిగాయి. ప్రముఖ హిందూ నేత చిన్మోయ్ కృష్ణదాస్పై ఆ దేశం దేశద్రోహ కేసు పెట్టి, అరెస్ట్ చేసింది. అతడికి బెయిల్ కూడా మంజూరు చేయలేదు. ఆయన తరపు వాదించే లాయర్లపై మతోన్మాదులు దాడికి తెగబడుతున్నారు. తాజాగా ఆయన తరుపు వాదించే ఓ హిందూ లాయర్పై దాడి చేయడంతో ఆయన చావుబతుకుల మధ్య ఉన్నాడు. మరోవైపు చిట్టగాంగ్ బార్ అసోసియేషన్లో ముస్లిం న్యాయవాదులు, హిందూ న్యాయవాదుల్ని బెదిరిస్తున్నారు.

ఈ నేపథ్యంలోనే యూకే తన పౌరులకు హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని సమూహాలు ఇస్లాంకు విరుద్ధమైన అభిప్రాయాలు, జీవనశైలి కలిగిన వ్యక్తుల్ని లక్ష్యంగా చేసుకున్నాయి. మైనారిటీ కమ్యూనిటీకి వ్యతిరేకంగా దాడులు జరుగుతూనే ఉన్నాయి. పోలీసులు, భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నాయి. ప్రధాన నగరాల్లో ఐఈడీ దాడులు ఉన్నాయి. బంగ్లాదేశ్ అధికారులు ప్లాన్డ్ అటాక్స్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారుఅని యూకే అడ్వైజరీలో చెప్పింది.బంగ్లాదేశ్ హిందూ వ్యతిరేక హింసపై యూకే ఆందోళన వ్యక్తం చేసింది. కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ఎంపీ మంగళవారం హౌజ్ ఆఫ్ కామన్స్లో చెప్పారు. ఈ ప్రకటన వచ్చిన కొన్ని గంటల్లోనే యూకే ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది. ప్రసిద్ధ హిందూ నాయకుడు చిన్మోయ్ కృష్ణ దాస్ను దేశద్రోహ ఆరోపణలపై అరెస్టు చేసిన తర్వాత భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసిన విషయం మాకు తెలుసు. యుకె ఫారిన్, కామన్వెల్త్ అండ్ డెవలప్మెంట్ ఆఫీస్ డెస్క్ ఆ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తోంది అని ఎంపీ కేథరీన్ వెస్ట్ చెప్పారు.

# కరీంనగర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భం గా ప్రజా పాలన ప్రజా విజ యోత్సవా ల్లో భాగంగా ఈరోజు నుండి 9 వ తేది వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో కరీంనగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు, కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈరోజు - 9 వ తేది వరకు తెలంగాణలోని అన్ని దేవాలయాల్లో ప్రభుత్వానికి ప్రజలకు అన్ని రకాలు గా దేవుడి ఆశీర్వచనం ఉండాలని స్థానికుల సహకారంతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.మానవ సహజ కార్యక్రమంలో భగవంతుడి సంకల్పం ఉండాలని, రాబోయే కాలంలో తెలంగాణ ప్రజలకు ఎలాంటి కష్టం లేకుండా సమృద్ధిగా వర్షాలు పడి తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడి అన్ని రంగాల్లో టూరిజం , పరిశ్రమలు , వ్యాపార వాణిజ్య వర్గాల్లో ముల కారణమైన వ్యవసాయం అభివృద్ధి జరగాలని పూజలు నిర్వహిస్తున్నామన్నారు.ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియంతృత్వం నుండి ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తుంది.ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రభుత్వాన్ని గాడిన పెడుతూ ఉద్యోగులకు ఒకటో తారీకు నా జీతాలు ఇస్తూ దేశంలోనే 29 రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం చేయని విధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేశాం అన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ముఖ్యంగా ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్య శ్రీ ,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్ కుల మతం అనే తేడా లేకుండా అందిస్తున్నాం అని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం రేషన్ కార్డులు త్వరలోనే ఇస్తాం, చదువుకొని హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు 13 సంవత్సరాలుగా పెరగని డైట్ కాస్మోటిక్ చార్జీలు 40% పెంచాం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం, పారిశ్రామిక వృద్ధి చెందుతూ అనేక రకాల కార్యక్రమాలు చేస్తున్నం, జీవన ప్రమాణాలు



పెంచుతున్నాం, రేవంత్ రెడ్డి నాయక త్వంలో ఉన్న ఈ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వచనం ఉండా లన్నారు. కరీంనగర్ పట్టణంలో చారి త్రాత్మక వెంకటేశ్వర స్వామి వద్ద పూజలు నిర్వహించి అందరి ఆకాంక్ష సంవత్సర కాలంగా ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి పరిపాలన కొనసాగిస్తూ భవిష్యత్తులో ఏ సమస్యలు లేకుండా ప్రజారంజక పాలనందించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# నగరంలో 1606 కోట్లతో అభివృద్ధి పనులు




## శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఉత్సవంలో భాగంగా నెక్లెస్ రోడ్డు హెచ్ఎండిఏ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌరవ ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ , ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ తో కలిసి ప పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ పాల్గొన్నారు. శేరి లింగంపల్లి నియోజకవర్గంలో రూ.1606 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన అభివృద్ధి పనులు మల్టీ లెవెల్ ఫ్లై ఓవర్/ గ్రేడ్ సపరేటర్స్ 3 జంక్షన్స్ రూ.837.00 కోట్ల రూపాయల తో జంక్షన్ల అభివృద్ధి. ఖాజాగూడ జంక్షన్, ట్రిబుల్ ఐటీ జంక్షన్, విప్రో జంక్షన్, రూ. 39.00 కోట్ల రూపాయలతో సీపీ సైబరాబాద్ కార్యాలయం నుంచి గచ్చిబౌలి జంక్షన్ వరకు 215 అడుగుల రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు. రూ. 31 కోట్ల రూపాయలతో అంజయ్య నగర్ నుండి రాంకీ టవర్ వరకు 150 అడుగుల వరకు రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు.


4.రూ. 45 కోట్ల రూపాయలతో ఎన్ హెచ్ 65 నుండి అమీన్‌పూర్ వరకు 150/100 అడుగుల రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు. 5. రూ.530 కోట్ల రూపాయల తో మియాపూర్ చౌరస్తా నుండి నుండి ఆల్విన్ చౌరస్తా వరకు 6 లేన్ బై డైరెక్షనల్ ఫ్లైఓవర్ మరియు లింగంపల్లి నుండి గచ్చిబౌలి వరకు 3 లేన్ యూని డైరెక్షనల్ అండర్ పాస్ నిర్మాణం పనులు. 6. రూ. 124 కోట్ల రూపాయలతో శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్‌లో నిర్మాణం పనులు. మొత్తము రూ..1606.00 కోట్ల రూపాయల నిధులు మంజూరి చేయడం జరిగినది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.

# హెూండా ప్రైడ్ షో రూమ్ ప్రారంభం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర రాజధాని హైటెక్ సిటీ సమీపంలో నూతనంగా హెూండా ప్రైడ్ షో రూమ్ ను పీఏసీ చైర్మన్ ఆరికపూడి గాంధీ ప్రారంభించారు. హెూండా అమెజాన్ (ఏఐ ) ఎడాస్ లెవెల్ 2 నూతన వెర్షన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెూండా కంపెనీ సీఈఓ రాకేష్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగం చేసి పోటీ ప్రపంచంలో హెూండా కంపెనీ వినియోగదారుల ఆదరాభిమానాలను చూరగొంటుందన్నారు. ఏ ఇ టెక్నాలజీతో రూపొందించిన అమెజాన్ న్యూ వర్షన్ ను ప్రజలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెూండా కంపెనీ జనరల్ మేనేజర్ క్రాంతికుమార్, బ్రాంచ్ హెడ్ కాశీ, భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత పి ఎస్ ఆర్ కె భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. లగచర్ల దాడి ఘటనలో తనకు రిమాండ్ విధించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును పట్నం నరేందర్ రెడ్డి ఆశ్రయించారు. అయితే మాజీ ఎమ్మెల్యే వేసిన క్వాష్ పిటిషన్‌పై బుధవారం న్యాయస్థానంలో విచారణ జరిగింది. కాగా, క్వాష్ పిటిషన్?ను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. నరేందర్ రెడ్డి బెయిల్ విషయాన్ని పరిశీలించి తీర్పు చెప్పాలని జిల్లా కోర్టును ఆదేశించింది. కాగా, లగచర్ల దాడి ఘటనలో అరస్టయిన నరేందర్ రెడ్డి ప్రస్తుతం చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్, అధికారులపై దాడి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని ఏ-1గా గుర్తించిన అధికారులు గత నెల ఆయన్ని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# ప్రజా పాలనలో పేదవాడి సొంతింటి కల సాకారం

- లబ్దిదారుల ఎంపికకు రంగం సిద్ధం
- పారదర్శకంగా ఎంపికకు మొబైల్ యాప్
- 5న ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ
- 6వ తేది నుంచి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ
- ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో నిరుపేదలు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న పేదవాడి సొంతింటి కల సాకారం కానుంది. బడుగు బలహీన వర్గాల మహిళలు ఆత్మ గౌరవంతో బతకాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో నీడలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు లబ్దిదారుల ఎంపికకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇండ్ల పథకం అమలుకు ఉన్న అవరోధాలను అధిగమిస్తూ అమలుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేసిందని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. “ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం, కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పేటెంట్. ఈ రోజు కూడా రాష్ట్రంలో ఏ గ్రామానికి పోయినా, ఏ తండాకు పోయినా, ఏమారుమూల ప్రాంతానికి పోయినా ఇందిరమ్మ ఇళ్ళే కనబడతాయి. ఈ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు ఒక వంతు అయితే, మేం కట్టించే ఇందిరమ్మ ఇళ్లు మరో వంతు. మేం గర్వంగా చెబుతున్నాం ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి ఇస్తామని చెబుతున్నాం. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా రాజకీయ ప్రమేయానికి తావు లేకుండా అర్హులైన వారిని ఎంపిక చేయడానికి వీలుగా మొబైల్ యాప్‌ను రూపొందించాం. ఈ యాప్‌ను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు గురువారం నాడు ఆవిష్కరించనున్నారు. లబ్దిదారుల ఆర్థిక మరియు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం, కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి నిర్మాణానికి సంబంధించిన భూమి వివరాలు వంటి అంశాలు ఈ యాప్ లో ప్రధానంగా ఉండనున్నాయి. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వీలుగా ప్రతి గ్రామం, వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను ఏర్పాటు చేశాం.

**ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు**

దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఒక్కో ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. మహిళా పేరు మీద ఇండ్లు మంజూరు చేస్తున్నాం. ఈ ఇండ్లకు నాలుగు దశల్లో లబ్దిదారులకు చెల్లింపులు చేస్తాం. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యాలను కలిగి ఉంటాయి. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేది. ఇప్పుడు ఆవ్యవస్థను రద్దుచేసి లబ్దిదారులే ఇళ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పిస్తున్నాం. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా నిర్మించుకోవచ్చు. రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాలను చేపడతాము.

**ఎన్నికల హామీకి కార్యరూపం**

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకుంది.

మొదటి విడతలో భాగంగా ఈ ఏడాది నియోజకవర్గానికి 3500 నుంచి 4000 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి విడతలో నివాస స్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, రెండో దశలో ప్రభుత్వమే నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మాచారులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాం.

లిహౌసింగ్ శాఖ పునరుద్దరణలి



పేదలకు ఇండ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంది. 296 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో ఆ నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో 2006-2007లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించింది. తెలంగాణ ప్రాంతంలో 2006-2007 నుంచి 2014 వరకు 23,85,188 ఇండ్లను మంజూరు చేయగా 19,32,001 ఇండ్లను పూర్తి చేసింది. 4,53,187 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటం కొనసాగిస్తాం

## టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం పోరాటం కొనసాగిస్తామని టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. మన సొసైటీ సభ్యులతో పాటు, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాల సాధన కోసం మన సొసైటీ, టీడబ్ల్యూజేఎఫ్ సంఘం తరపున సొసైటీ బాధ్యులతో కలిసి చేస్తున్న పోరాటానికి సంపూర్ణ సహకారం,మద్దతు ఇస్తున్న సభ్యులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా జర్నలిస్టులకు సంబంధించి తాను ఇస్తున్న వార్తలను మీ మీ పత్రికల్లో ప్రచురితం చేస్తున్న జర్నలిస్టు మిత్రులందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సొసైటీలకు ఇండ్ల జాగలిచ్చే విషయంలో ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వల్ల మనం కొంత నిరుత్సాహానికి గురైన విషయం వాస్తవమే. అయినప్పటికీ మన పోరాటం కొనసాగుతుందని, కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలిచ్చి న్యాయం చేయాలనే డిమాండ్ తో పోరాటం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

# రెరాతో ‘బిల్డ్‌నౌ’ అనుసంధానం

- మొబైల్ ఆధారిత సైట్ తనిఖీ యాప్
- ఐదు నిమిషాల్లో డ్రాయింగ్‌ల పరిశీలన
- 10 రోజుల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్
- రాష్ట్రంలో వ్యాపారానుకూల వాతావరణం
- ‘రియల్ ఎస్టేట్’లో హైదరాబాద్ టాప్
- ‘బిల్డ్‌నౌ’ ఆవిష్కరణలో మంత్రి శ్రీధర్‌బాబు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : భవనాల డ్రాయింగ్‌లను పరిశీలించాలంటే రోజుల తరబడి ఎదురుచూడాలి.. ‘ఆక్యుపెన్సీ’ కావాలంటే సుదీర్ఘకాలం వేచి చూడాలి.. ఎక్కువ అంతస్తుల (హై రైజ్) భవనాల డ్రాయింగ్‌ల ఆమోదం కోసమైతే నెలల తరబడి నిరీక్షించాలి.. దరఖాస్తు చేసుకోవడం నుంచి, ఫీజు చెల్లించడం వరకు ఎన్నో ఇబ్బందులు.. వీటన్నింటికీ పరిష్కారం చూపుతూ భవన నిర్మాణాల అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం టీజీబీపాస్ స్థానంలో ‘బిల్డ్‌నౌ’ అనే కొత్త ఏకీకృత ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. బిల్డ్‌నౌ ఆవిష్కరణ సందర్భంగా మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కొత్త వ్యవస్థ గురించి వివరించారు. ఫిబ్రవరి 1 నుంచి ఈ వ్యవస్థను రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రస్తుత వ్యవస్థలో (టీజీబీపాస్) డ్రాయింగ్‌ల పరిశీలనకు రోజుల తరబడి సమయం పడుతుందని, హైరైజ్ భవనాల డ్రాయింగ్‌ల విషయంలోనూ తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఆధునిక సాంకేతికతతో పనిచేసే బిల్డ్‌నౌ ద్వారా వినియోగదారులకు సులభతరమైన సేవలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రజలకు అంతరాయం లేని సేవలను అందిస్తామని తెలిపారు. బిల్డ్‌నౌ ద్వారా దేశంలోనే అత్యంత వేగంగా 5 నిమిషాల్లో డ్రాయింగ్ పరిశీలన పూర్తి అవుతుందన్నారు. దరఖాస్తులోనే జీవో నిబంధనలు తెలుసుకునేందుకు మూడు భాషల్లో (తెలుగు, ఆంగ్లం, ఉర్దూ) ఏఐ ఆధారిత సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నూతన విధానంలో నాన్ హైరైజ్ భవనాల ఆమోదానికి పట్టే సమయం 21 నుంచి 15 రోజులకు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ సమయాన్ని 15 నుంచి 10 రోజులకు తగ్గించామని చెప్పారు. మొబైల్ ఆధారిత సైట్ పరిశీలన యాప్ అందుబాటులోకి వస్తుందన్నారు. అధికారులు లేఅవుట్ నుంచే ఫొటోలు అప్‌లోడ్ చేయొచ్చని, సెట్‌బ్యాక్, రోడ్డు వెడల్పు వంటి రియల్‌టైం డేటాను అప్‌లోడ్ చేయడానికి అనుమతిస్తున్నామని తెలిపారు. కొత్తగా అమలు చేసే అప్లికేషన్‌ను రెరాతో అనుసంధానం చేసి రియల్‌ఎస్టేట్ వ్యాపార వృద్ధికి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామని వెల్లడించారు. నూతన వ్యవస్థపై ఆర్కిటెక్టులు, ప్రభుత్వ అధికారులు, కాలనీల సంఘాల పెద్దలకు రాబోయే రెండు నెలల్లో శిక్షణ ఇస్తామని చెప్పారు. పురపాలక శాఖ ప్రగతి నివేదికను ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మీడియాకు వివరించారు. 60 శాతానికి పైగా జనాభా పట్టణాలు, నగరాల్లోనే ఉన్నారని తెలిపారు. ఈ శాఖకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీన్ని స్వయంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయ విభేదాలు ఎన్ని ఉన్నా రాష్ట్ర అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వం తీసుకున్న విధానాలను మాత్రం ఆపబోమన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పని చేస్తోందని చెప్పారు. రూ.250 కోట్లకు పైగా ఆదాయం ఉన్న సంపన్నులు దేశంలోనే అత్యధిక (467) మంది హైదరాబాద్‌లోనే ఉన్నారన్నారు. తర్వాత స్థానంలో బెంగళూరు ఉందని తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందని.. అత్యధికంగా తీసుకుంటున్న గృహ రుణాలే దీనికి నిదర్శనమని వెల్లడించారు. ఐటీలో 9.7 లక్షల మంది నిపుణులు పని చేస్తున్నారని, దీనివల్ల ప్రపంచ స్థాయి కంపెనీలు వాటి కార్యకలాపాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుంటున్నాయని చెప్పారు. రాబోయే రోజుల్లో కార్యాలయాల లీజు కోసం 34 మిలియన్ చదరపు అడుగుల స్థలం కావాలని, ఉద్యోగులకు మరో 1.30 లక్షల ఇళ్లు అవసరమవుతాయని తెలిపారు. టీజీబీపాస్ ద్వారా ఇచ్చిన భవన నిర్మాణ అనుమతులకు రూ.750 కోట్ల ఆదాయం లభించిందన్నారు. రాష్ట్రంలో పురపాలక సంచాలకుల ఆధ్వర్యంలో 24 శాతంగా ఉన్న పచ్చదనాన్ని 33 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి చెప్పారు.

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై కేటీఆర్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ తల్లి విగ్రహం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ తీరుపై నిప్పులు చెరిగారు.ఆయన బుద్ధి కురచ బుద్ధి అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు అంశంపై ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. కేసీఆర్ మీద కోపంతో రేవంత్ రెడ్డి. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చుతున్నారని విమర్శించారు. తన ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి విరమించుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. లేదంటే.. నాలుగేళ్ల తరువాత జరగాల్సిన కార్యక్రమం జరిగి తీరుతుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాన్ని పెట్టిన స్థానంలో భవిష్యత్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని తేల్చి చెప్పారు. 2007లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేసిన కేటీఆర్.. తెలంగాణ సమాజం గొప్పతనానికి తెలంగాణ తల్లి నిదర్శనం అని పేర్కొన్నారు. కానీ, నేడు తెలంగాణ తల్లిని పేదరికానికి నిదర్శనంగా రేవంత్ రెడ్డి మార్చారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఆనావాళ్ళు రూపుమాపుతాననటం ఆయోదయోగ్యం కాదన్నారు. ఇందిరాగాంధీ ప్రతిష్టించిన భరతమాత రూపాన్ని వాజపేయి మార్చలేదని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి.. లేకీ వ్యక్తి, కురుస బుద్ధి కలిగిన వ్యక్తి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ట్యాంక్ బండ్‌పై ఎన్టీఆర్ పెట్టిన విగ్రహాల గురించి మాట్లాడే రేవంత్ కేసీఆర్ పెట్టిన అంబేడ్కర్ విగ్రహం గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నూతన సచివాలయం, కమాండ్ కంట్రోల్ సెంటర్ కేసీఆర్ విజన్‌కు నిదర్శనం అని పేర్కొన్నారు. పరాజితుల చరిత్రను చెరిపే మూర?పు కుట్రకు రేవంత్ తెరతీశారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా కేటీఆర్ ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏమున్నది గర్వకారణం? అని అన్నారు. రేవంత్ రెడ్డి సన్నాసి ముఖ్యమంత్రిగా నిలిచిపోతారని వ్యాఖ్యానించారు. తప్పుడు కూతలు కూస్తోన్న రేవంత్ రెడ్డిని విడిచిపెట్టేది లేదని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు కేటీఆర్. రుణమాఫీ పాక్షికంగా మాత్రమే జరిగిందన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెబుతున్న దాని ప్రకారం రాష్ట్రంలో రూ. 11, 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. డబ్బు సంచులతో దొరికిన దొంగ రేవంత్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు కేటీఆర్. దొంగనే దొంగ అన్నట్లు రేవంత్ వ్యవహారముందని విమర్శించారు. గురుకుల విద్యార్థులను బీఆర్ఎస్ ఎవరెస్ట్ ఎక్కించిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పాడె ఎక్కిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఇదో ప్రభుత్వం.. మీదో బతుకు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల్లో ఫాంహౌస్ ఉందని నిరూపిస్తే.. రేవంత్ కే రాసిస్తామని కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ పాలనలో ప్రజలకు తిప్పులు.. తెలంగాణకు లక్షల కోట్లు అప్పులే మిగిలాయన్నారు. జోసెఫ్ గోబెల్ ఆదర్శంగా ముఖ్యమంత్రి, మంత్రులు పాలన చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఎనుముల బ్రదర్స్ మాత్రమే బాగుపడ్డారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రైజింగ్ కాదు.. రేవంత్ బ్రదర్స్ రైజింగ్.. తెలంగాణ ఫాలింగ్ నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. భవిష్యత్‌లో రేవంత్ బ్రదర్స్ ఆస్తులు అదానీని దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసం లేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీకే కళంకం తీసుకొచ్చారన్నారు. కేసీఆర్‌ను తిట్టుడు.. దేవుళ్ళ మీద ఒట్లు తప్ప రేవంత్ చేసిందేమీ లేదన్నారు. తెలంగాణ రైజింగ్ ఎట్లనో సీఎం రేవంత్ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కేసీఆర్ గాయం, కవిత అరెస్ట్ సహా.. ఏడాదిగా అనేక ఆటు పోట్లు ఎదుర్కొన్నామని కేటీఆర్ పేర్కొన్నారు. ఏడాది కాలంగా కేసులను సైతం తట్టుకుని నిలబడ్డామన్నారు. కాంగ్రెస్ బాధితులతో తెలంగాణ భవన్.. జనతా గ్యారేజ్‌గా మారిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మరో నాలుగేళ్లు పోరాటానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అప్పుల మీద కాదు.. రేవంత్ రెడ్డి తప్పుల మీద ప్రజల్లో చర్చ జరగాలన్నారు. 2 లక్షల ఉద్యోగాల హామీనిచ్చిన రేవంత్, రాహుల్ గాంధీ బండారం బయటపెడతామన్నారు.

# పుష్ప-2 టికెట్ ధరలపై స్టే ఇవ్వలేం

- పది మందితో సినిమాకు వెళ్తే 8 వేల ఖర్చా? : హైకోర్టు
- కౌంటర్ దాఖలుకు నిర్మాతకు ఆదేశం.. విచారణ 17కు వాయిదా
- పుష్ప-2తో స్మగ్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారని మరో పిటిషన్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశవ్యాప్తంగా క్రేజ్ సంతరించుకున్న పుష్ప-2 టికెట్ ధరలను భారీగా పెంచడంపై తక్షణం స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. టికెట్ ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వమే స్వయంగా అనుమతిస్తే తామేం చేయగలమని ప్రశ్నించింది. అయితే కుటుంబంతో సినిమాకు వెళ్లాలంటే అవుతున్న ఖర్చుపై ఆందోళన వ్యక్తం చేసింది. పది మంది సినిమాకు వెళ్తే రూ.8 వేలు ఖర్చవుతోందని వ్యాఖ్యానించింది. అర్ధరాత్రి, తెల్లవారు జామున ప్రదర్శిస్తున్న బెనిఫిట్ షోలకు పిల్లలు వెళ్తే వారికి వచ్చే అనారోగ్యం పరిస్థితేంటని ప్రశ్నించింది. ప్రభుత్వ భూములు తీసుకుని నిర్మించిన థియేటర్లు, ఆస్పత్రులు రాయితీలు ఇస్తామని ఒప్పందాలు చేసుకుని వాటిని అమలు చేయడం లేదని వ్యాఖ్యానించింది. పుష్ప-2 సినిమా టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతి ఇవ్వడంతోపాటు అర్ధరాత్రి ఒంటి గంటకు, తెల్లవారు జామున 4 గంటలకు ఆరు, ఏడు షోల ప్రదర్శనకు అనుతివ్వడం అక్రమమని, ప్రభుత్వానికి ఆ అధికారం లేదని పేర్కొంటూ చందానగర్‌కు చెందిన సతీశ్ కమాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపున న్యాయవాది పి.శ్రీనివాసరెడ్డి వాదనలు వినిపిస్తూ.. టికెట్ రేట్లపై అదనంగా వసూళ్లకు అనుమతినివ్వడం అక్రమమని తెలిపారు. పెంచిన ఆదాయం దానధర్మాలకు ఇవ్వడం లేదని, నిర్మాత జేబుల్లోకి వెళ్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో చలి ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో అర్ధరాత్రి, తెల్లవారు జామున అదనపు షోలు ప్రమాదకరమని పేర్కొన్నారు.

మైత్రీ మూవీస్ తరపున న్యాయవాది వాదిస్తూ చాలా ఎక్కువ బడ్జెట్ పెట్టి తీసిన సినిమా అని, నిర్మాత నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతోనే కొద్దిరోజులపాటు ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చిందని తెలిపారు. బెనిఫిట్ షోలు కేవలం అభిమానుల కోసం మాత్రమేనని చెప్పారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా మైత్రీ మూవీసకు ఆదేశాలు జారీ చేస్తూ విచారణను 17వ తేదీకి వాయిదా వేసింది. కాగా, పుష్ప-2 సినిమా ద్వారా స్మగ్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారని, సమాజానికి చెడు సందేశం ఇస్తున్న సినిమాను అడ్డుకోవాలంటూ సికింద్రాబాద్‌కు చెందిన సరారపు శ్రీశైలం అనే వ్యక్తి హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ మౌసమీ భట్టాచార్య.. సెన్సార్ బోర్డు అనుమతి ఇచ్చిన తర్వాత సినిమాను అడ్డుకోవాలని కోరడం ద్వారా పిటిషనర్ కోర్టు టైం వృథా చేశారంటూ జరిమానా విధించారు. ఈ జరిమానా ఎంత అనేది



తెలియజేస్తామని, దీనిని అక్రమ రవాణా బాధితులు, మహిళలు, పిల్లల కోసం ఖర్చు పెట్టాలని పేర్కొన్నారు. కేవలం టీజర్ చూసి ఊహించుకుని చివరి నిమిషంలో సినిమా అడ్డుకోవాలని పిటిషన్ వేయడం సమంజసం కాదని, సినిమాను అడ్డుకుంటే నిర్మాత, డైరెక్టర్ తీవ్రంగా నష్టపోతారని వ్యాఖ్యానించారు.



# వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**మనిషి మనిషికి సహకరించుకోవడం, అలాగే భక్తితో ఉండడం ఇవన్నీ ప్రభువు సూచించిన మార్గాలే . యేసు ప్రభువు చూపిన మార్గంలో నడిస్తే ప్రభువు ఆశీస్సులు మనపై నిరంతరం ఉంటాయి. క్రిస్మస్ పర్వదినం వచ్చిందంటే చాలు, ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఆ క్రమంలో జరుపుకునే సెమీ క్రిస్మస్లలో ఆ భక్తి భావం తొణికిసలాడుతుంది. అలాగే క్రిస్మస్ పర్వదినం అంటే దానగుణానికి ప్రత్యేకంగా చెప్పవచ్చని, క్రిస్మస్ పర్వదినం రోజు క్రైస్తవ సోదరులు ప్రతి నిరుపేద కుటుంబం పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఉద్దేశంతో దాన కార్యాలు చేస్తారు. ఇలా యేసు ప్రభువు సూచించిన ప్రతి మార్గం అందరికీ అనుసరణీయమని, ఆయన చూపిన మార్గంలో నడిచి మానవత్వాన్ని ప్రపంచాన్ని చాటి చెప్పాలి . తెలుగు రాష్ట్రాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. వేడుకల సంబురాలు అంబరాన్నంటుతున్నాయి.విద్యుత్ దీపాల వెలుగు జిలుగులతో చర్చిలు అందంగా ముస్తాబయ్యాయి. రాజకీయ ప్రముఖులు సహా పలువురు పేదలకు కానుకలు పంపిణీ చేస్తున్నారు. ఆనందోత్సాహాల నడుమ అట్టహాసంగా సాగుతున్న ఈ వేడుకల్లో కేక్లు కోసి సంబురాలు జరుపుకుంటున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

డిసెంబర్ నెల ఆరంభం అయిందంటనే క్రైస్తవుల కుటుంబాల్లో క్రిస్మస్ సంబరాలు మ్నెదలౌతాయి. షాపింగ్స్, కేక్ కటింగ్, ఇంటి డెకరేషన్స్, చర్చిలన్నీ విద్యుత్ కాంతులతో కళకళాలాడుతుంటాయి. ఇంకా కొంత మంది ముందస్తుగా క్రిస్మస్ సెలబ్రేషన్స్ చేస్తూ ఉంటారు. తెలుగు రాష్ట్రాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. క్రైస్తవ సోదరులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్రిస్మస్ పండుగ రానే వచ్చేసింది. ఆహ్లాదకర వాతావరణంలో వేడుకలను జరుపుకునేందుకు అంతా సిద్ధమయ్యారు. ఇప్పటికే చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. క్రిస్మస్ వేడుకలకు ప్రధాన చర్చిలు ముస్తాబు అవుతుండగా.. పండుగ ముందు నిర్వహించే సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్లో భాగంగాక్రిస్టియన్లు ప్రేయర్స్, క్యారెల్స్, డ్రామాలు, సింగింగ్, డ్యాన్సు, క్యాండిల్ నైట్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించుకుంటున్నారు. ఇందులో భాగంగా ట్రీస్, కలర్స్, స్టార్స్, స్టిక్కర్స్తో అలంకరిస్తున్నారు. క్యారల్స్నిర్వహిస్తున్నారు. క్యాండిల్ నైట్సర్వీసులు, క్రీస్తు పుట్టుక, ఆనాటి పరిస్థితులను ప్రతిరోజు ఒక్కో ప్రోగ్రామ్తో సెమీ వేడుకలను చేస్తున్నారు.

ఏ ప్రార్థన మందిరం చూసిన భక్తి భావం ప్రజ్వరిల్లుతూ, క్రైస్తవ సోదరులు మానవతా భావనతో మెలుగుతున్న పరిస్థితి ఉంది. మానవత్వము, దయాగుణం వంటి లక్షణాలను మానవాళికి పరిచయం చేసేందుకు యేసు ప్రభువు జన్మించారని అందరూ విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలోనే క్రిస్మస్ పర్వదినాన్ని డిసెంబర్ 25వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఆయా ప్రార్థన మందిరాల కమిటీ సభ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

> "గత ప్రభుత్వ హయాంలో చర్చిల నిర్మాణానికి నా వంతు సహకారం అందించాను. ఏసుప్రభు దీవెనలతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగాలి. ప్రజలందరికీ సెబీ క్రిస్మస్ శుభాకాంక్షలు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తరపున సహాయ సహకారాలు అందిస్తా."**– హరీశ్ రావు, మాజీ మంత్రి**

### కస్టమర్లను ఆకట్టుకునేలా

క్రిస్మస్ సమీపిస్తుండగా సిటీలో షాపింగ్మాల్స్లో సందడి నెలకొంది. నిర్వాహకులు కూడా శాంటాక్లాజ్, క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేసి కస్టమర్లను ఫెస్టీవ్మూడ్లోకి తీసుకెళ్తున్నారు. అలంకరణకు స్టార్స్, శాంటాక్లాజ్ డ్రెస్లు, క్యాప్లు, బెల్స్, హ్యాంగింగ్స్, బెలూన్స్, కలర్బాల్స్, కలర్బెల్స్అమ్మకాలు జోరందుకున్నాయి. సికింద్రాబాద్, బేగంపేట తదితర ప్రాంతాల్లో స్టార్స్, శాంటాక్లాజ్ క్యాప్లు, డ్రెస్సులతో స్టాల్స్ కూడా వెలిశాయి.

ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు కాస్త ముందుగానే క్రిస్మస్ సెలబ్రేషన్స్ను ప్రారంభించారు. వివిధ ప్రాంతాలలో క్రైస్తవ సోదరులు చేసిన క్రిస్మస్ వేడు కలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇప్పటికే ప్రత్యేక ప్రార్థనల కోసం విద్యుత్ కాంతులతో సిద్ధం చేసారు. ఈ వేడుకల్లో ప్రత్యేకంగా ధగధగమెరిసే క్రిస్మస్ చెట్లు, నక్షత్రాలు, తోరణాలు శాంతాక్లాజ్ బొమ్మలు ఎక్కవగా ఆకట్టుకుంటున్నాయి .వేడుక నేపథ్యంలో ఆహార ప్రియులను ఆకర్షించేందుకు పలు కేకులు, ఐస్క్రీమ్ ఫ్లేవర్స్ను ఏర్పాటు చేస్తున్నారు. క్రిస్మస్ వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు తినిపిస్తున్నారు. ఈ క్రిస్మస్ అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని క్రిస్మస్ సోదరులు ఆకాంక్షిస్తున్నారు.. క్రిస్మస్ వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. ఈ క్రిస్మస్ అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని క్రిస్మస్ సోదరులు ఆకాంక్షించారు. పాస్టర్లు ప్రార్థనలు చేసి ఏసుక్రీస్తు బోధనలను వివరించడంతో పాటు. అనంతరం క్రైస్తవులకు సర్కారు తరఫున విందు ఏర్పాటు కూడా జరుగుతోంది. ఈ వేడుకల్లో విద్యార్థులు పాల్గొని కుక్కింగ్, రిసెప్షన్, డెక్కర్ ఇలా పలు విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి మెప్పించడం విశేషం. ఏసుక్రీస్తు త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శ పాలన అందిస్తామని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పాలకులు చెపుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం పేదల సంక్షేమం కోసం, వారిఅభివృద్ధి, అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని వారు చెప్తున్నారు క్రిస్మస్ ట్రీ కేకుతో తయారు చేసిన క్రిస్మస్ అలంకరణ వీక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. నాంపల్లిలో జరిగిన ప్రీ క్రిస్మస్ సంబురాల్లో ఉద్యోగులు అనాథపిల్లలకు నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేయటం . సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు చేర్చేందుకు కృషి చేయటం ఆనవాయితీగా వస్తోంది. అనాథ శరణాలయ పిల్లలతో కలిసి ఉద్యోగులు క్రిస్మస్ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకోవటం కూడా కనిపిస్తోవస్తోంది.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న తెలుగు క్రైస్తవ సంఘాల నుంచి బోధకులు, విశ్వాసులు, యువతీ యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



### ఎక్కువగా కొనుగోలు

క్రిస్టమస్ పండగ సందర్భంగా చర్చ్ ల తోపాటు ఇండ్లను డెకరేట్ చేసుకుంటాం. ప్రతి ఏడాది క్రిస్మస్ కు డెకరేషన్ ఐటమ్స్ అమ్మకానికి పెడుతుంటా. శాంటాక్లాజ్ డ్రెసెస్, క్యాప్స్, క్రిస్మస్ ట్రీస్, స్టార్స్ ఎక్కువగా సేల్ అవుతుంటాయి. ఈ ఏడాది అమ్మకాలు ఎక్కువగా ఉన్నాయి.

### ప్రతి ప్రోగ్రామ్తో ఆనందం

క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో అడ్వాన్సుగా నిర్వహించే సెమీ క్రిస్మస్ లో చేసే ప్రతి ప్రోగ్రామ్ ప్రేమ, కరుణ, ఆనందంతో చేసేవే. వీటిని అందరూ అలవర్చుకోవాలి. భక్తి శ్రద్ధలతో క్రీస్తు పుట్టిన రోజును నిర్వహించుకోవాలి. ఇది ఆనవాయితిగా కొనసాగుతూ వస్తుంది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు అదరూ సెమీ క్రిస్టమస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకునేందుకు వ్యూహ రచన చేస్తున్నారు.

**–విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో, 9391618181**

## సెమీ క్రిస్మస్ వేడుకలకు కమిటీలు



డిసెంబర్ 25న క్రిస్మస్ పర్వదినం పండుగ ను పురస్కరించుకొని ప్రజా ప్రభుత్వం నిర్వహిం చనున్న సెమీ క్రిస్మస్ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు నిర్వ హణ, మరియు కమిటీ ఏర్పాటుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులతో సమీక్షిం చారు. క్రిస్మస్ సెలబ్రేషన్ నిర్వహణపై రాష్ట్ర స్థాయి కమిటీతో పాటు ప్రతి నియోజ కవర్గంలో నిర్వహించే వేడుకలకు సంబం ధించి కూడా కమిటీలు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. జిహెచ్ఎంసిలో కూడా వేడుకల నిర్వణకు సంబంధించి కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కమిటీల ఏర్పాటు తర్వాత వేడుకల నిర్వా హణకు సంబంధించిన పూర్తి యాక్షన్ ప్లాన్ తో రావాలని అధికారులకు సూచించారు.

## మత సామరస్యం



"తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ ఇందిరమ్మ రాజ్యం పేదల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి, అభ్యున్నతి కోసం కృషి చేస్తుంది. మత సామ–రస్యం కాపాడటంతో పాటు ఇమామ్లకు, మౌజమ్, చర్చిలలో ప్రార్థనలు చేసే వారికి ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించాం. అర్హులైన అందరికీ తప్పక అవకాశం కల్పిస్తాం."

**–రేవంత్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి**



సూర్య
విజయవాడ
గురువారం
5 డిసెంబర్ 2024




# కొత్త బాధ్యతల్లో సారా తెందూల్కర్.. పోస్ట్ చేసిన సచిన్

క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ కుమార్తె సారా తెందూల్కర్ కొత్త బాధ్యతలు స్వీకరించారు. సచిన్ తెందూల్కర్ ఫౌండేషన్ (ఎస్టీఎఫ్) డైరెక్టర్గా ఆమె నియమితులయ్యారు. ఈవిషయాన్ని స్వయంగా సచిన్ ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించారు.
నా కుమార్తె సారా ఎస్టీఎఫ్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించడం నాకెంతో సంతోషంగా ఉంది. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకోవడం మరింత ఆనందంగా ఉంది. ఆమెకు వైద్యరంగంపై ఉన్న విద్యా పరిజ్ఞానం సమాజ సాధికారికతకు మరింత తోడ్పడుతుంది అని ఆయన పేర్కొన్నారు. చిన్నారులతో కలిసి సారా దిగిన ఫొటోలను జత చేశారు. కాగా.. మారుమూల పల్లె ప్రాంతాల్లోని పిల్లలకు వైద్య సేవలు అందిస్తూ, పోషకాహార లోపాన్ని అధిగమించేలా ఈ ఫౌండేషన్ సహాయ కార్యక్రమాలు చేపడుతోంది.
సారా తెందూల్కర్ లండన్లోని యూనివర్సిటీ నుంచి క్లినికల్ అండ్ పబ్లిక్ హెల్త్ న్యూట్రిషన్లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ప్రస్తుతం ఆమె ఫౌండేషన్లో భాగం కావడంపై క్రికెట్ దిగ్గజం హర్షం వ్యక్తంచేశారు.


# రాహుల్‌కు షాక్..

- రేపటి నుండి ఆస్ట్రేలియాతో రెండో టెస్టు
- ఉదయం 9.30 గంటలకు ప్రారంభం



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి మ్యాచ్లో ఘన విజయం సాధించిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో రెండో టెస్టు తలపడనుంది. పింక్ బాల్తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది. అయితే ఈ టెస్టులో టీమిండియా తుదిజట్టులో మార్పులు చోటు చేసుకోనున్నాయి.
వ్యక్తిగత కారణాలతో, గాయంతో దూరమైన రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్ తిరిగి భారత జట్టుకు అందుబాటులోకి రావడంతో విన్నింగ్ కాంబినేషన్ తప్పక మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఇద్దరూ ఇప్పటికే పింక్ బాల్ వార్మప్ మ్యాచ్లో బరిలోకి దిగారు. గిల్ అర్ధశతకం సాధించి మంచి లయలోనే కనిపించాడు. రోహిత్ శర్మ పేలవ ఫామ్ కొనసాగిస్తూ మూడు పరుగులకే వెనుదిరిగినప్పటికీ సారథిగా, ప్రధాన బ్యాటర్గా జట్టుకు అతను అత్యంత కీలకం. అయితే గులాబీ బంతి టెస్టులో రోహిత్ శర్మ ఓపెనర్గానే బరిలోకి దిగనున్నాడు.
ఈ నేపథ్యంలో కేఎల్ రాహుల్ ఓపెనర్ స్థానాన్ని కోల్పోనున్నాడు. యశస్వీ జైస్వాల్తో కలిసి కేఎల్ రాహుల్ తొలి టెస్టులో భారత ఇన్నింగ్స్ ఆరంభించిన విషయం తెలిసిందే. జైస్వాల్తో కలిసి ఆస్ట్రేలియాలో రికార్డు ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పాడు. కానీ హిట్మ్యాన్ రాకతో ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. మరోవైపు రోహిత్–గిల్ రాకతో ధ్రువ్ జురెల్, దేవదత్ పడిక్కల్ తుదిజట్టులో చోటు కోల్పోనున్నారు. వాషింగ్టన్ సుందర్ తన స్థానాన్ని నిలబెట్టుకోనున్నాడు.
అలాగే బుమ్రా, సిరాజ్తో పాటు హర్షిత్ రాణా పేస్ బాధ్యతలు మోయనున్నారు. కాగా, తొలి టెస్టులో భారత్ 295 పరుగుల తేడాతో విజయం సాధించింది.
ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరాలంటే.. ఈ అయిదు టెస్టుల సిరీస్ను 5–0, 4–1, 4–0 లేదా 3–0తో గెలవాల్సి ఉంది.
ఆస్ట్రేలియాతో రెండో టెస్ట్ భారత తుది జట్టు(అంచనా):
యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లి, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, మహమ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, జస్ప్రీత్ బుమ్రా.
భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్మన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, విరాట్ కోహ్లి, సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణా, ఆకాశ్ దీప్, దేవదత్ పడిక్కల్.

# గత 10 ఏళ్లుగా ధోనీతో నాకు మాటల్లేవు






టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీతో తనకు గత 10 ఏళ్లుగా మాటలు లేవని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. తమ మధ్య ఎలాంటి స్నేహం లేదని, ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడినప్పుడు కూడా ఎక్కువగా మాట్లాడుకోలేదని చెప్పాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ధోనీ గురించి భజ్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.
'ధోనీతో నాకు మాటాల్లేవ్. మేం మాట్లాడుకోక 10 ఏళ్లు అవుతోంది. ధోనీతో నాకు ఎలాంటి సమస్య లేదు. అతనే నాతో మాట్లాడటం లేదు. నాతో మాట్లాడకపోవడానికి గల కారణం ఏంటో కూడా నాకు తెలియదు. సీఎస్కే తరఫున ఆడుతున్నప్పుడు మేం మాట్లాడుకున్నాం. కానీ మా మాటలు మైదానం వరకే పరిమితమయ్యేవి.
అతని చెంపపై కొట్టేవాడిని: హర్భజన్ సింగ్ 2024: అతని చెంపపై కొట్టేవాడిని: హర్భజన్ సింగ్
అతను నా రూమ్లోకి రాలేదు. నేను కూడా అతని గదిలోకి వెళ్లలేదు. ధోనీతో నాకేం గొడవ లేదు. అతను ఏదైనా చెప్పాలనుకుంటే నాకు చెప్పగలడు. కానీ, ఏదైనా ఉంటే ఈ పాటికే చెప్పి ఉండేవాడు. నేనెప్పుడూ ధోనీకి ఫోన్ చేయను. నన్ను పట్టించుకోని వారితో ఎక్కువగా ఉండను. రిలేషన్ అనేది ఎల్లప్పుడూ ఇచ్చిపుచ్చుకోవడంపై ఆధారపడి ఉంటుంది.
మనం ఎదుటివారిని గౌరవిస్తే వారి నుంచి కూడా అదే ఆశిస్తాం. కానీ, ఎవరికైనా ఒకట్రెండుసార్లు ఫోన్ చేసినా స్పందన లేకపోతే వారిని అవసరమైనప్పుడు మాత్రమే కలుస్తాను.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. ధోనీ సారథ్యంలో హర్భజన్ సింగ్ సుదీర్ఘ కాలం ఆడాడు. ధోనీ సారథ్యంలో భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ జట్లలోనూ హర్భజన్ సింగ్ కీలక సభ్యుడిగా ఉన్నాడు.
ధోనీ కెప్టెన్సీ చేసే సమయంలోనే భజ్జీతో అతనికి విభేదాలు వచ్చినట్లు వార్తలు వచ్చాయి.
ఈ ఇద్దరూ కలిసి 2015లో సౌతాఫ్రికాతో జరిగిన చివరి వన్డేలో ఆడారు. ఈ మ్యాచ్లో హర్భజన్ సింగ్ 10 ఓవర్లు బౌలింగ్ చేసి 70 పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు.

### ఐసీసీ చైర్మన్‌గా జై షా..
## బీసీసీఐ కార్యదర్శి రేసులో ఉన్నది వీరే!




మొన్నటివరకు బీసీసీఐ కార్యదర్శిగా ఉన్న జై షా ఇటీవల ఐసీసీ ఛైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. దీంతో అతడి స్థానంలో బీసీసీఐ కార్యదర్శిగా ఎవరు ఎన్నికవుతారన్నది ఆసక్తిరేపుతోంది. గుజరాత్ క్రికెట్ సంఘం కార్యదర్శి అనిల్ పటేల్, ప్రస్తుతం బీసీసీఐ జాయింట్ సెక్రెటరీగా ఉన్న దేవ్జిత్ సైకియా రేసులో ఉన్నట్లు సమాచారం. దిల్లీ క్రికెట్ సంఘం అధ్యక్షుడు రోహన్ జైట్లీ కూడా బీసీసీఐ కార్యదర్శిపై ఆసక్తితో ఉన్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే, అవన్నీ తప్పుడు కథనాలని ఆయన కొట్టిపారేశారు.
ఏం జరుగుతుందో మాకు తెలియదు. అందరూ (బీసీసీఐ అధికారులు, రాష్ట్ర క్రికెట్ సంఘాలు) ఈ విషయంపై మౌనంగా ఉన్నారు. ప్రస్తుతానికి జాయింట్ సెక్రటరీ దేవ్జిత్ సైకియా తాత్కాలిక కార్యదర్శిగా ఉంటారు. రోజువారీ ప్రాతిపదికన పరిష్కరించాల్సిన సమస్యలు చాలా ఉన్నాయి. కార్యదర్శిగా ఎన్నికయ్యే వారికి బీసీసీఐ ఎలా నడుస్తుందనే దానిపై కొంచెం అవగాహన ఉండాలి అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.
బీసీసీఐ రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన ఆఫీస్ బేరర్ రాజీనామా చేసినట్లయితే 45 రోజుల్లోపు బోర్డు ప్రత్యేక సాధారణ సమావేశం నిర్వహించి అతని స్థానంలో కొత్తవారిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. అయితే, ఎన్నికలు నిర్వహించడం కోసం కనీసం నాలుగు వారాల ముందు ఎన్నికల అధికారిని కూడా నియమించాల్సి ఉంటుంది.

### బోర్డర్-గావస్కర్ ట్రోఫీ..
# కోహ్లీ టాప్ స్కోరర్‌గా నిలుస్తాడు




గత కొన్నాళ్లుగా టెస్టుల్లో పేలవ ఫామ్తో ఇబ్బందిపడిన విరాట్ కోహ్లీ .. బోర్డర్–గావస్కర్ ట్రోఫీ సిరీస్ తొలి టెస్టులో సెంచరీ చేసి గాడిలో పడ్డాడు. ఇటీవల కివీస్తో జరిగిన మూడు టెస్టుల్లో 93 పరుగులే చేసిన అతడు.. పెర్త్ వేదికగా ఆసీస్తో జరిగిన తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్లో 143 బంతుల్లో శతకం పూర్తి చేసుకొని ఫామ్లోకి వచ్చాడు. ఆస్ట్రేలియా గడ్డపై ఇప్పటికే మంచి రికార్డు కలిగిన విరాట్.. ప్రస్తుతం జరుగుతున్న సిరీస్లో టాప్ స్కోరర్గా నిలుస్తాడని ఆసీస్ మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ అభిప్రాయపడ్డాడు.
పెర్త్ టెస్టులో ఆసీస్ ఓటమి విషయాన్ని పక్కనపెడితే, తొలి మ్యాచ్లోనే కోహ్లీ సెంచరీ చేయడం తనను చాలా భయపెడుతోందన్నాడు.
జఅడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్టు (పింక్ బాల్ టెస్టు) గురించి కూడా క్లార్క్ మాట్లాడాడు. అడిలైడ్ టెస్టులో మార్నస్ లబుషేన్ సెంచరీ చేస్తాడు. కానీ, ఆసీస్ తరఫున స్టీవ్ స్మిత్ టాప్ స్కోరర్గా నిలుస్తాడు. మిచెల్ స్టార్క్ పింక్ బాల్ను మరింత స్వింగ్ చేయగలడు. అడిలైడ్లో బంతి మరింత స్వింగ్ అవుతుంది. ఆస్ట్రేలియా తరఫున స్టార్క్, టీమ్ఇండియాలో జస్ప్రీత్ బుమ్రా ఎక్కువ వికెట్లు పడగొడతారు అని మైకేల్ క్లార్క్ వివరించాడు.
ఒక్క సెంచరీ చేస్తే..
కోహ్లీ ఫామ్ను కొనసాగిస్తూ అడిలైడ్ టెస్టులోనూ సెంచరీ చేస్తే బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో 10 శతకాలు చేసిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం కోహ్లీ (9 సెంచరీలు), సచిన్ (9 సెంచరీలు) సమంగా ఉన్నారు. ఆసీస్ తరఫున అత్యధికంగా స్టీవ్ స్మిత్ (8 సెంచరీలు), రికీ పాంటింగ్ (8 సెంచరీలు) బాదారు. అడిలైడ్ స్టేడియంలో విరాట్ కోహ్లీకి అద్భుతమైన రికార్డు ఉంది. టెస్టుల్లో ఇక్కడ 8 ఇన్నింగ్స్లో 63.62 సగటుతో 509 రన్స్ చేశాడు. 2014లో జరిగిన మ్యాచ్లో ఫస్ట్ ఇన్నింగ్స్లో 115, సెకండ్ ఇన్నింగ్స్లో 141 పరుగులు చేశాడు.

### ఛాంపియన్స్ ట్రోఫీ.. పీసీబీ డిమాండ్‌కు
## గట్టి కౌంటర్ ఇచ్చిన బీసీసీఐ!




పాకిస్థాన్లో వచ్చే ఏడాది నిర్వహించే ఛాంపియన్స్ ట్రోఫీ పై పీటముడి కొనసాగుతోంది. ఈ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహిస్తే.. భవిష్యత్లో భారత్లో ఐసీసీ ఈవెంట్లను కూడా అదే మోడల్లో నిర్వహించాలని పాక్ మెలిక పెట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పీసీబీ పెట్టిన ఈ కండిషన్కు బీసీసీఐ గట్టి కౌంటర్ ఇచ్చినట్లు సమాచారం.
పాకిస్థాన్లో భద్రతా కారణాల రీత్యా తాము అక్కడ పర్యటించేది లేదని ఇప్పటికే బీసీసీఐ తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైబ్రిడ్ మోడల్పై పీసీబీ షరతు పెట్టిన విషయం తెలిసిందే. దీనిని బీసీసీఐ తిరస్కరించినట్లు ఓ మీడియా కథనంలో పేర్కొంది. భారత్లో ఎలాంటి భద్రతాపరమైన సమస్యలు లేవని.. ఇక్కడ నిర్వహించే ఐసీసీ ఈవెంట్లకు హైబ్రిడ్ మోడల్ను అంగీకరించే ప్రశ్నే లేదని బీసీసీఐ తేల్చిచెప్పినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఐసీసీకి బీసీసీఐ స్పష్టం చేసినట్లు సమాచారం.
భారత్లో వచ్చే ఏడాది మహిళల వన్డే ప్రపంచకప్ జరగనుంది. 2026లో శ్రీలంకతో కలిసి సంయుక్తంగా టీ20 ప్రపంచకప్ నిర్వహించనుంది. 2029 ఛాంపియన్స్ ట్రోఫీ, 2031 వన్డే ప్రపంచకప్లకు భారత్ వేదిక కానుంది. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్ తాజా డిమాండ్ చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీపై పీసీబీ తన మొండి వైఖరిని అలాగే కొనసాగిస్తే.. ఆతిథ్య హక్కులను కోల్పోయే ప్రమాదం ఉంది. పాక్ దారికి రాకుంటే.. ఇతర దేశాలకు ఈ టోర్నీని ఐసీసీ తరలించే అవకాశం ఉంది.

# గుమ్మడికాయ్ కొట్టేసిన 'డాకు మహారాజ్'





**- షూటింగ్ పూర్తి చేసుకున్న 'డాకు మహారాజ్' చిత్రం**
**- సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న భారీస్థాయిలో విడుదల**

అపజయమెరుగకుండా వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ప్రతి చిత్రంతోనూ ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్నారు. బాలకృష్ణ తన తదుపరి చిత్రం 'డాకు మహారాజ్'ను బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో చేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. కేవలం ప్రకటనతోనే 'డాకు మహారాజ్' సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ప్రచార చిత్రాలతో ఈ చిత్రంపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన టైటిల్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నందమూరి అభిమానులతో పాటు, సాధారణ ప్రేక్షకుల్లోనూ ఈ సినిమా చూడాలనే ఆసక్తి రోజురోజుకి పెరుగుతోంది.

**ఇండస్ట్రీలో నిర్మాతగా 25 ఏళ్ళు పూర్తి చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను**

'నిర్మాతగా జర్నీ స్టార్ట్ చేసిన 25 ఏళ్ళు అయ్యింది. ఇండస్ట్రీలో నిర్మాతగా 25 ఏళ్ళు పూర్తి చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇది వండర్ ఫుల్ జర్నీ. ఇది నాకు 57వ బర్త్ డే. 2015 లో గంగ రిలీజై సూపర్ హిట్ అయ్యింది. తర్వాత సినిమా చేయలేదు. మళ్ళీ ఏప్రిల్ నుంచి ప్రాజెక్ట్స్ స్టార్ట్ చేస్తున్నాను"అన్నారు ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్. నిర్మాతగా ఇండస్ట్రీలో సక్సెస్ ఫుల్ గా 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు బెల్లంకొండ సురేష్. అలాగే గురువారం (డిసెంబర్ 5) ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా విలేకరులు సమావే శంలో తన సినీ జర్నీ గురించి,చేయబోయే ప్రాజెక్ట్స్ గురించి పనులు విశేషాల్ని పంచుకున్నారు.



నిర్మాతగా 25 ఏళ్ళు జర్నీ ఎలా అనుభూతిని ఇచ్చింది ?
ఇది వండర్ ఫుల్ జర్నీ. 25 ఏళ్లలో 38 సినిమాలు చేశాను. ఈ జర్నీ పట్ల చాలా హ్యాపీగా వున్నాను. కీర్తి ప్రతిష్టలు ఇండస్ట్రీలోనే సంపాదించుకున్నాను. శ్రీహరితో సాంబయ్య సినిమాతో సక్సెస్ ఫుల్ గా జర్నీ స్టార్ట్ చేశాను. ఆ సినిమా 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీహరి మన మధ్య లేకపోవడం చాలా బాధకరంగా వుంది. తన మంచి నటుడే కాదు గొప్ప వ్యక్తి.
ఈ బర్త్ డే స్పెషల్ ఏమిటి ?
ఏప్రిల్ నుంచి మళ్ళీ సినిమాలు స్టార్ట్ చేస్తున్నాను. ఫస్ట్ మా అబ్బాయితో స్టార్ట్ చేస్తున్నాను.
9ఏళ్ళ గ్యాప్ రావడానికి కారణం ?
పిల్లలు బయట సినిమాలు చేస్తున్నారు. అందుకే గ్యాప్ ఇవ్వాల్సి వచ్చింది. పెద్ద అబ్బాయి కెరీర్ సెట్ అయ్యింది. చిన్నబ్బాయి సెట్ చేసుకుంటున్నాడు. రెండు మంచి ప్రాజెక్ట్స్ వచ్చాయి. వాటితో తను కూడా సెట్ అయిపోతాడు. ఏప్రిల్‌లో ఇద్దరి అబ్బాయిలు ప్రాజెక్ట్స్ స్టార్ట్ అవుతాయి. త్వరలోనే ఆ ప్రాజెక్ట్స్ గురించి పూర్తి వివరాలు చెబుతాను. పెద్ద అబ్బాయి శ్రీనివాస్ ప్రస్తుతం నాలుగు ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. టైసన్ నాయుడు, సాహూతో సినిమాలు జరుగుతున్నాయి. గరుడన్ కి రిమేక్ గా చేస్తున్న సినిమా క్రిస్మస్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. కోడిరామకృష్ణ అల్లుడు నిర్మాణంలో చేస్తున్న సినిమా మ్యాసీవ్ బడ్జెట్ ఫిల్మ్. దానికి చాలా సీజీ వర్క్ వుంటుంది. అది చాలా పెద్ద సినిమా. చాలా ఓపికగా చేస్తున్నారు.
తొమ్మిదేళ్ళు గ్యాప్ తీసుకున్నారు కదా.. ప్రొడక్షన్ లో ఎలాంటి మార్పులు వచ్చాయి ?
నేను ప్రొడక్షన్ లోనే వున్నాను. హిందీ ఛత్రపతి నేనే ఎక్జిక్యూట్ చేసి ఇచ్చాను. ప్రొడక్షన్ లో అప్పటికి ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయి.
మీకు అగ్ర నిర్మాత అనే పేరు తీసుకొచ్చిన సినిమా ఆది. మళ్ళీ ఎన్టీఆర్‌తో కాంబినేషన్ సెట్ అయ్యే ఛాన్స్ ఉందా ?
అది మన చేతిలో లేదు కదా. అన్ని సెట్ అవ్వాలి. నేను అందరితో టచ్ లో వున్నాను. వినాయక్ తో డైలీ మాట్లాడుతుంటాను. లాగే పూరి జగన్నాథ్ అంటే నాకు చాలా ఇష్టం.

# చిరు, నాని, శ్రీకాంత్... వాట్ ఏ కాంబినేషన్



గొప్ప విజన్ తో స్క్రిప్ట్‌లను ఎంచుకునే అసాధారణ సామర్థ్యం గల మెగాస్టార్ చిరంజీవి, తన ప్రముఖ కెరీర్‌లో ప్రతిభావంతులు, డెబ్యూటెంట్ ఫిల్మ్ మేకర్స్ తో పనిచేశారు. ప్రామిసింగ్ ఫిల్మ్ మేకర్స్ ని గుర్తించి, వారి ఎదుగుదలకు దోహదపడం మెగాస్టార్ స్పెషాలిటీలో ఒకటి. చిరంజీవి తన నెక్స్ట్ ప్రాజెక్ట్ మెగాస్టార్‌కి వీరాభిమాని అయిన అత్యంత ప్రతిభావంతుడైన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో చేస్తున్నారు. ఇది ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. తొలి చిత్రం దసరాతో భారీ బ్లాక్‌బస్టర్‌గా ఇచ్చిన దర్శకుడు, భారీ కమ ర్షియల్ విజయాన్ని సాధించడమే కాకుండా, అనేక ప్రతిష్టాత్మకమైన అవార్డులను గెలుచుకుని ప్రశం సలు పొందారు. నేడు అధికారి కంగా ఈ ప్రాజెక్ట్ ని అనౌన్స్ చేశారు. శ్రీకాంత్ ఒదెల, మెగా స్టార్‌తో తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేపట్టడంతో ఈ కొలాబరేషన్ మరో స్థాయికి చేరింది. నేచురల్ స్టార్ నాని అనానిమస్ ప్రొడక్షన్స్ సమర్పణలో ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. నేడు విడుదలైన అఫీషియల్ పోస్టర్ చిరంజీవి పాత్ర ఇంటెన్స్ తెలియజేస్తూ సినిమా పవర్ ఫుల్ నేచర్ ని ప్రజెంట్ చేస్తోంది. పోస్టర్‌లోని అద్భుతమైన ఎరుపు రంగు థీమ్ కథకు ప్రధానమైన వైలెన్స్ ని సూచిస్తుంది. He finds his peace in violence అనే కోట్ చిరంజీవి పోషించబోయే ఫెరోషియస్ స్ట్రాంగ్ క్యారెక్టర్ ని తెలియజేస్తోంది.

# 'యుఫోరియా' సెకండ్ షెడ్యూల్ ప్రారంభం



వైవిధ్యమైన, హిట్ సినిమాలకు పెట్టింది పేరైన బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ ప్రస్తుతం యూత్‌ఫుల్ సోషల్ డ్రామా 'యుఫోరి యా'తో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న దురాగతాలపై తెరకెక్కుతోన్న సినిమా అని అనౌన్స్ చేసినప్పటి నుంచి అందరిలోనూ సినిమా ఆసక్తి మరింత పెరిగింది. ఇటీవల విడుదలైన మూవీ గ్లింప్స్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ రేంజ్‌కు చేరుకున్నాయి. ప్రస్తుతం సినిమా నిర్మాణ దశలో ఉంది. రీసెంట్‌గా ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకరణ పూర్తయ్యింది. అదే యుఫోరిక్ ఎనర్జీతో మేకర్స్ ఇప్పుడు సెకండ్ షెడ్యూల్ షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన స్పెషల్ అప్‌డేట్ ఇస్తూ సెట్స్ నుంచి ఓ స్పెషల్ వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో ఎవర్‌గ్రీన్ బ్యూటీఫుల్ యాక్ట్రెస్ సెట్స్‌లో మనకు కనిపించారు. ఆమె మేకప్ వేసుకోవటం, షూటింగ్‌లో పాల్గొనటం వంటి సన్నివేశాలను మనం ఆ వీడియోలో చూడొచ్చు. ఆమె రాకతో ఆ సెట్స్‌కు మరింత ఉత్సాహం వచ్చింది. ఈ గ్లింప్స్ వీడియోలో వెర్సటైల్ డైరెక్టర్ గుణశేఖర్‌గారిని మనం గమనించవచ్చు. 20 ఏళ్ల క్రితం గుణ శేఖర్, భూమిక సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ ఒక్కడు మూవీలో కలిసి పని చేసిన సంగతి తెలిసిందే.

# ఆదిత్య 999 మ్యాక్స్ ని అనౌన్స్ చేసిన నందమూరి బాలకృష్ణ



లెజెండరీ యాక్టర్ నందమూరి బాలకృష్ణ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్, కమాండింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు చిరునామా. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన 1991 సైన్స్ ఫిక్షన్ 'ఆదిత్య 369' బాలకృష్ణ ఐకానిక్ చిత్రాలలో ఒకటి. శ్రీ కృష్ణ దేవరాయలుగా బాలకృష్ణ పాత్ర ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసింది. ఈ చిత్రం ఎవర్ గ్రీన్ క్లాసిక్. ఒక ఎక్సయిటింగ్ డెవలప్‌మెంట్ లో డిసెంబర్6, 2024న ప్రసారం కానున్న అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె (సీజన్ 4) ఆరవ ఎపిసోడ్ సందర్భంగా బాలకృష్ణ ఆదిత్య 369కి సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు. ఆదిత్య 999 మ్యాక్స్ పేరుతో ఈ సీక్వెల్ అఫీషియల్ గా వర్క్ లో వుంది, ఈ మోస్ట్ అవైటెడ్ టైమ్-ట్రావెల్ సాగాలో నెక్స్ట్ చాప్టర్ కోసం అభిమానుల్లో ఎక్సయిట్‌మెంట్‌ని క్రియేట్ చేసింది. ఆదిత్య 999 మ్యాక్స్‌లో బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ లీడ్ రోల్‌లో నటించనున్నారు. బాలకృష్ణ స్క్రిప్ట్‌లో నిమగ్నమై ఉన్నారు. సీక్వెల్ మోడరన్ సినిమాటిక్ ఎలిమెంట్స్ ని యాడ్ చేస్తూ లెగసీని ముందుకు తీసుకెళుతోంది.

# హైదరాబాద్ లో 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్




ప్రపంచంలోని వివిధ జాతులు, భాషలు, సంస్కృతులు, భావోద్వేగాలను తెలుసుకునేందుకు ఫిల్మ్ ఫెస్టివల్స్ ఎంతగానో దోహదం చేస్తాయని పలువురు వక్తలు అన్నారు. 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ హైదరాబాద్ ఫిలిం క్లబ్ నిర్వహణలో..డిసెంబర్ 6 నుండి 15 వరకు పది రోజులపాటు హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ ప్రివ్యూ థియేటర్‌లో జరగనున్నది. ఈ సందర్భంగా స్థానిక శ్రీ సారథీ స్టూడియోస్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ భాషలకు చెందిన ఫిల్మ్ ఫెస్టివల్స్ రెగ్యులర్ గా జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటివాటికి తెలుగు చలనచిత్ర పరిశ్రమ సహకారంతో పాటు ముఖ్యంగా ప్రభుత్వ సహకారం అత్యంత ఆవశ్యకం. ఎలాంటి వాటికి సహకారం అందించాలన్న ఆలోచన తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ చేస్తే బావుంటుంది అని అన్నారు.


# 27న "డ్రింకర్ సాయి"

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై బసవ రాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. "డ్రింకర్ సాయి" సినిమా రిలీజ్ డేట్ ను మూవీ మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ నెల 27న ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. "డ్రింకర్ సాయి" టీజర్‌తో పాటు రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'బాగి బాగి..' లిరికల్ సాంగ్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. "డ్రింకర్ సాయి" సినిమా యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది.



# 'పా.. పా..' ట్రైలర్ లాంచ్

తమిళ బ్లాక్ బస్టర్ మూవీ డా..డా' మూవీ తెలుగులో 'పా.. పా..' టైటిల్‌తో జెకె ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై, నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. డిసెంబర్ 13న ఈ మూవీ ఆంధ్ర, తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా థియేటర్‌లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఆ సందర్భంగా తాజాగా 'పా.. పా..' మూవీ ట్రైలర్‌ను క్రేజీ డైరెక్టర్ మారుతి విడుదల చేశారు.




ఈ సందర్భంగా డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. తమిళ సెన్సేషనల్ మూవీ 'డా..డా' తెలుగులో 'పా.. పా..' పేరిట విడుదలవ్వడం సంతోషంగా ఉందని, ఈ సినిమా తెలుగులోనూ బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయమని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ సబ్జెక్ట్ తెలుగు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందన్నారు. 'పా.. పా..' చిత్రయూనిట్‌కు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

# 'ఏ రోజైతే చూశానో నిన్ను' హీరోయిన్ గా ఐశ్వర్య గౌడ

మహేష్ బాబు, నాగార్జున, రవితేజ వంటి ప్రముఖ కథానాయకులతో ఎన్నో విజయవంతమైన సినిమాలను అందించిన ఇనావర్స్ సినిమా ఫ్యాక్టరీ మరియు రాస్ర ఎంటర్ టైన్మంట్ సంయుక్తంగా రూపొందిస్తున్నా నూతన చిత్రం 'ఏ రోజైతే చూశానో నిన్ను'. ఈ చిత్రం ద్వారా ఇద్దరు బాల నటులు నూతన నాయకానాయికలు పరిచయమవుతుండటం విశేషం. స్క్రీన్ ప్లే మరియు విజువల్ ఎఫెక్ట్స్ లో సుపరిచితుడైన రాజు బొనగాని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'ఏ రోజైతే చూశానో నిన్ను' చిత్రం ద్వారా చెక్, బుర్రకథ, రంగ రంగ వైభవంగా వంటి సినిమాల్లో చైల్డ్ హీరోగా నటించి మెప్పించిన భరత్ రామ్ హీరోగా పరిచయమవుతున్నాడు. అలాగే ఈ చిత్రం ద్వారా ఒక యువ ప్రతిభావంతురాలను హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నారు.





# నిధి సర్‌ప్రైజ్

రెబెల్ స్టార్ ప్రభాస్ తో రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు వంటి ప్రెస్టీజియస్ మూవీస్‌లో నటిస్తోంది బ్యూటిఫుల్ హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ నేపథ్యంలో ఆమె ఆస్క్ నిధి పేరుతో ఛాట్ చేసింది. పర్సనల్, కెరీర్ విషయాలపై నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. మూవీ లవర్స్, అభిమానులు నిధిఅగర్వాల్‌కు ప్రశ్నలు పంపించేందుకు ఆసక్తి చూపించారు. ప్రభాస్‌తో కలిసి నటిస్తున్న రాజా సాబ్ సినిమా సెట్‌లో ఎంతో సరదాగా పనిచేశామని, ఈ మూవీ టీమ్‌లో ఎంతో డెడికేషన్ ఉందని నిధి అగర్వాల్ తెలిపింది. పవన్ కల్యాణ్‌తో రీసెంట్‌గా ఓ సెల్ఫీ తీసుకున్నానని, త్వరలోనే ఆ సెల్ఫీ పోస్ట్ చేస్తా నని నిధి ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది. తనకు తెలుగు బాగా మాట్లాడటం వచ్చు అని, కేవలం అందరికీ నమస్కారం అనే బ్యాచ్ కాదని ఫన్నీగా ఆన్సర్ చెప్పింది. పీఆర్ మెయింటేన్ చేయడం తనకు కష్టమైన పనిగా అనిపిస్తుందని పేర్కొంది. నెక్స్ట్ ఇయర్ తన రెండు మూవీస్ రాజా సాబ్, హరి హర వీరమల్లు రిలీజ్ అవుతాయని, ఆ రెండు చిత్రాలతో నాయికగా ప్రేక్షకులకు మరింత చేరువవుతానని ఆశాభావం వ్యక్తం చేసింది నిధి అగర్వాల్.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044